# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 12-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 186 పేజీలు:6 వెల: రూ.1/-


## విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలి

మెదక్, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి):నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి ఏర్పాట్లను సమీక్షిస్తూ ఈ నెల 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాదులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మెదక్, నరసాపూర్ నియోజక వర్గం నుండి 300 మంది చొప్పున, గజ్వేల్ నియోజక వారంలో తూప్రాన్, మనోహరాబాద్, దుబ్బాక నియోజక వర్గంలోని చేగుంట, నార్సింగి, ఆందోల్ నియోజక వర్గంలోని టేక్మాల్ , నారాయణఖేడ్ నియోజకవరంలోని పెద్ద శంకరంపేట్ మండలం నుండి 50 మంది చొప్పున మొత్తం 900 మంది ప్రజాప్రతినిధులు, ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం 18 ఆర్.టి.సి. బస్సులు ఏర్పాటు చేస్తున్నామని , మధ్యాన్నం ఒంటి గంట లోపు బస్సులు హైదరాబాద్ కు చేరేలా చూడాలని, ప్రతి బస్సు లో ఒక లైజన్ అధికారి, ఒక పోలీస్ కానిస్టేబుల్ పాల్గొని తిరిగి మండల కేంద్రాలకు చేరేవరకు బాధ్యతలు అప్పగించాలన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్ స్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించాలని అన్నారు.

# జాతీయ హోదా కోల్పోయిన ఎన్సీపీ సీపీఐ టీఎంసీ

-ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా
-ఏపీలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ గుర్తింపు తొలగింపు
-తెలంగాణలో మాత్రమే బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీగా కొనసాగింపు
- కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్సీపీ సీపీఐ టీఎంసీ జాతీయ హోదా కోల్పోయాయని ప్రకటించింది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీకి పండగలాంటి వార్త తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా ప్రకటించింది.మరోవైపు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ప్రకటించిన కేసీఆర్‌కు ఈసీ షాకిచ్చింది. ఏపీలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ గుర్తింపును తొలగించింది. బీఆర్ఎస్ తెలంగాణలో మాత్రవే రాష్ట్ర పార్టీగా కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా భారత్‌కు స్వాతంత్ర్యం రాకముందే ఏర్పాటైంది. 1964లో సీపీఐ, సీపీఐ(ఎం) విడిపోయాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) పశ్చిమబెంగాల్, త్రిపుర, కేరళలో అధికారంలోకి రాగలిగింది. అయితే సీపీఐకి మాత్రం కొన్ని రాష్ట్రాల్లో ఉనికి ఉంది. సీపీఐ క్రమంగా ప్రాభవం కోల్పోయి చివరకు జాతీయ పార్టీ హోదాను కోల్పోయింది. సీపీఐకి డి.రాజా ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. నారాయణ సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు.తృణమూల్ ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో అధికారంలో ఉంది. మమతా బెనర్జీ టీఎంసీ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సభ్యులున్నా జాతీయ స్థాయిని కాపాడుకునే స్థాయిలో లేరు.ఇక ఎన్సీపీ విషయానికొస్తే 1998కి ముందు కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఉన్న శరద్ పవార్ సోనియా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టగానే ఆమె విదేశీయతను ప్రశ్నించి వేరు కుంపటి పెట్టారు. సంగ్మా తదితరులను వెంటబెట్టుకుని బయటకు వచ్చారు. మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పేరిట పార్టీని ప్రారంభించారు. కొన్ని రాష్ట్రాల్లో ఉనికి ఉన్నా జాతీయ స్థాయిని కాపాడుకునే పరిస్థితి లేదు.ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీతో పాటు పంజాబ్‌లో అధికారంలో ఉంది. గుజరాత్‌లో తక్కువ సీట్లు వచ్చినా ఓట్ షేర్ గణనీయంగా ఉండటంతో జాతీయ హోదా దక్కింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఆప్‌కు ఉనికి ఉంది.యూపీలో రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ), పశ్చిమ బెంగాల్‌లో రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ)లకు రాష్ట్ర పార్టీ హోదా రద్దు అయింది. త్రిపురలో తిప్రా మోతా పార్టీకి, మేఘాలయలో వాయిస్ ఆఫ్ ది పీపుల్స్ పార్టీకి, నాగాలాండ్‌లో లోక్ జనశక్తి (రాంవిలాస్) పార్టీకి రాష్ట్ర పార్టీలుగా గుర్తింపు లభించింది. ఎలక్షన్ సింబల్స్ (రిజర్వేషన్ ఉ అలాంట్‌మెంట్) ఆర్డర్, 1968లోని పారా 6 ప్రకారం ఈసీ తాజా నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర పార్టీగా గుర్తింపు కోసం ఆ రాష్ట్రంలో చివరగా జరిగిన లోక్‌సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లు లేదా మొత్తం అసెంబ్లీ సీట్లలో 3% సీట్లు లేదా 25 ఎంపీ సీట్లకు ఒక సీటైనా గెలిచి ఉండాలి. అలాగే పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థులకు కనీసం 8 శాతం ఓట్లైనా వచ్చి ఉండాలి. ఏపీలో 2014 నుంచి ఇప్పటి వరకు ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో బీఆర్ఎస్‌కు రాష్ట్ర పార్టీ గుర్తింపు లభించలేదు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా పూలే జయంతి వేడుకలు



హైదరాబాద్ (ఓయు) ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎంఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్క వెంకట్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పూలే దంపతులు మహనీయులు స్మరించుకొని వాళ్లు కోరుకున్నట్టుగా తమ సమాజం చదువుతూనే అభివృద్ధి చెందుతున్న అని నమ్మి తన మహా యోధులు అయినటువంటి సావిత్రిబాయి పూలే అంబేద్కర్ వారి కలగన్న బడుగులకు రాజ్యాధికారంతో లక్ష్యమని అప్పుడే వారికి నిజమైన ఘన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్ మాదిగ బీసీ నేతలు జటంగి శివ తిరుపతి నాగరాజు మహేష్ వాసు గణేష్ సురేష్ ఎస్సీ ఎస్టీ వివిధ సంఘాల నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీపై ఉమ్మడిగా పోరాటం చేయాలి.. మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపు




హైదరాబాద్, ఏప్రిల్ 11: బీసీ గణన నిర్వహించకుండా, మంత్రిత్వశాఖ ఇవ్వకుండా, రిజర్వేషన్లు అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వంపై ఉమ్మడిగా పోరాటం చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మనకు అన్నివిధాలుగా అండగా ఉంటున్న కేసీఆర్ సర్కార్‌కు అండగా నిలవాలన్నారు మంత్రి శ్రీనివాస్ గౌడ్.

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన నిర్వహించిన జయంతి వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండాప్రకాష్, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ సంఘాల నేతలు, పూలే అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిభాపూలేకు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నేడు బీసీలు ఉన్నత చదువులు చదివి అంతో ఇంతో వివిధ హోదాల్లో ఉండడానికి కారణం మహాత్మాజ్యోతిభా పూలేనే అని పేర్కొన్నారు. పూలే ఆదర్శాలతోనే బాబాసాహెబ్ అంబేద్కర్, సాహు మహరాజ్ రిజర్వేషన్లను తీసుకొచ్చారన్నారు.

గతంలో పట్టుమని పదిమందికూడా విద్యార్థులు లేని హాస్టళ్లలో నీళ్లచారుతో, ఉడకని అన్నంతో ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీసీలకు 310 హాస్టళ్ల ద్వారా ప్రపంచస్థాయి విద్యను అందిస్తున్నారన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్న తదితర బీసీ బిడ్డల వేడుకలను రాష్ట్ర పండుగలుగా నిర్వహించుకొని వారిని ఘనంగా స్మరించుకుంటున్నామన్నారు. విభజించి పాలించే రాజకీయ పార్టీల కుట్రల్ని గమనించాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

## తెలంగాణ నిర్ణయాన్ని స్వాగతించిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 11:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం మేరకు విశాఖ ఉక్కు కర్మాగారం నడపడం కోసం ముడి సరుకు, వర్కింగ్ క్యాపిటల్ కొరకు చర్చించేందుకు వచ్చిన సింగరేణి బొగ్గు గనుల అధికార ప్రతినిధులను స్వాగతిస్తున్నామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు తెలియజేశారు. సింగరేణి ప్రతినిధుల బృందాన్ని విశాఖ పరిపాలన భవనం లో సిఎండి సమావేశ మందిరంలో కలసి ప్రజల సంపద ప్రజలకే చెందే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని వారు తెలియజేశారు.

దీనిలో అటు యాజమాన్యం నుంచి గాని, యూనియన్ ప్రతినిధుల నుంచి గాని ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతుగా కృషి చేస్తామని కమిటీ కార్యదర్శి వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ దక్కించుకోవడం కోసం చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావాలని వారు కోరారు. సింగరేణి బృందాన్ని కలిసిన వారిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, జె అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, వై మస్తానప్ప, సిహెచ్ సన్యాసిరావు, వరసాల శ్రీనివాస్ , పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు ఉన్నారు.

### నేటి కందం- నేటికి అందం

కం॥ విజ్ఞతతో సాధించిన
ప్రజ్ఞామయ శోధనముల ఫలితము నీదే-రా
ప్రజ్ఞల నెరుగుచు నుండుటు
యజ్ఞముగా "సంతరిక్షయాత్రా దినమున్" !!



(ఏప్రిల్ 12 అంతర్జాతీయ అంతరిక్షయాత్రా దినోత్సవం- యూరీగగారిన్ అంతరిక్ష నౌకను రూపొందించిన దినం..)

-రాధశ్రీ
సెల్:9494481210

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి ..!

-లైసెన్స్ లేకుండా అనధికారికంగా వైద్యం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.
-ఆరోగ్య మహిళ కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలి.
-200 కొత్త 108 అంబులెన్స్‌లు కొనుగోలు .
-సి పి ఆర్ పై అందరికీ అవగాహన కల్పించాలి.
-రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు.




సంగారెడ్డి, ఏప్రిల్ 11(నేటి నిజం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.

జిల్లా పరిషత్ జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో వైద్య ఆరోగ్యం, పౌరసరఫరాలు, వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖలకు సంబంధించి చర్చ జరిగింది.

ఇట్టి సమావేశానికి హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

జిల్లాలోనీ అన్ని నియోజకవర్గాలలో ఆసుపత్రుల బెడ్ల సంఖ్యను పెంచామన్నారు. గర్భిణీల కోసం జిల్లా ఆస్పత్రిలో టిఫా స్కాన్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

ఆస్పత్రులలోడాక్టర్లను భర్తీ చేశామని, త్వరలో ఒక్క ఖాళీ లేకుండా నర్సులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు.

ఈ నెలలో న్యూట్రిషన్ కిట్ పథకాన్ని అన్ని జిల్లాలకు విస్తరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎన్సీడి కిట్స్ అందిస్తున్నామని, ఈ కిట్స్ అవసరం ఉన్న అందరికీ అందించాలని సూచించారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగాహన పెంచాలని, సి పి ఆర్ పై అందరికీ అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని కోరారు.

అన్ని నియోజకవర్గాలలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, అవసరమైన వారు వినియోగించుకునేలా చూడాలని మంత్రి చెప్పారు.

లైసెన్స్ లేకుండా అనధికారంగా వైద్యం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

జిల్లాలో ఏఎన్ఎం సబ్ సెంటర్లు అద్దే భవనాల్లో ఉండకుండా, భవనాలు నిర్మిస్తున్నామని, 54 సబ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ఒక్కొక్క దానికి 20 లక్షలు ఇచ్చామని, వాటినింటిని త్వరలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

మూడు లక్షల కిలోమీటర్లు దాటిన 108 అంబులెన్స్ లు ( 200)తీసివేసి వాటి స్థానంలో కొత్తవి 200 అంబులెన్స్ లను కొనుగోలు చేస్తున్నామని, నెలన్నర లోపు కొత్తవి వస్తాయని తెలిపారు.

కంటి వెలుగు బాగా జరుగుతుందని, జడ్పిటిసిలు ఎంపీపీలు ప్రతి రోజు ఒక్కసారైనా శిబిరాలకు వెళ్లి పరిశీలించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో 85 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, అందుకు అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్లను వైద్య సిబ్బందిని మంత్రి అభినందించారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, కరెంట్ కొనుగోలుతో అదనంగా నెలకు వెయ్యి నుండి 1500 కోట్ల భారం ప్రభుత్వం భరిస్తుందని, రైతుల కోసం ఎంత రేటు అయినా పెట్టి కొనుగోలు చేయమని సీఎం చెప్పారన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా భరోసా కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

ఎండ తీవ్రతల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలతో ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపు పని చేయించాలని, పూర్తి వేజ్ వచ్చేలా చూడాలని గ్రామీణ అభివృద్ధి అధికారికి సూచించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి శాఖల సమన్వయంతో మంజూరైన అన్ని పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు.

వ్యవసాయ బావుల వద్ద రైతుల మోటార్లకు మీటర్లు బిగించాలని కేంద్ర ప్రభుత్వం 30 వేల కోట్ల నిధులు ఆపివేసిందని, రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులకు ఆటంకం కలగకుండా ఆపివేసిన నిధులను ఇవ్వాలని సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

అంతకుముందు ప్రజా ప్రతినిధులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో ఎంపి బి బి పాటిల్, ఎమ్మెల్సీ రఘుత్తం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మాణిక్ రావు, చంటి క్రాంతి కిరణ్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పొంగులేటి వర్గ నేతలు




ఖమ్మం,ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): పొంగులేటిశ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ అయిన మరునాడే ఖమ్మంజిల్లాలో రాజీనామాల పర్వం మొదలైంది.దానిలో భాగంగా పొంగులేటి వర్గం నాయకులు మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.తడిగుడ్డతో గొంతు కోసినట్లుగా, నమ్మకద్రోహంతో బిఆర్ఎస్ పార్టీ పొంగులేటి శ్రీనన్నను వాడుకున్నన్ని రోజులు వాడుకోని, ఆయనద్వారారాజకీయలబ్ధిపొంది సస్పెండ్ చేసిందని అన్నారు.అలాంటి వ్యక్తిని అవమానించినందుకు గాను, బాధాకరంగా ఉన్నదని,ఆయన వెంట నడవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల ముందు దోషిగా నిలబెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో కెసిఆర్ పెట్టిన దళిత బంధు,నిరుద్యోగ భృతి,డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ అమలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగాబిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు చెత్తబుట్టలో చేరాయని విమర్శించారు. ఆయనతో పాటు మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు,మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు,మాజీ వార్డ్ మెంబర్లు బండి ఉపేందర్, ప్రస్తుత వార్డుమెంబర్ బానోత్ లక్ష్మ నాయక్,చల్ల మల్లయ్య,చింతల పెద్దవెంకయ్య,బాదావత్ నాగరాజు,రాయల నాగశంకర్,పగిడిపల్లి రాములు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

## రాష్ట్రపతితో ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘాల భేటీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో వైసీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య బీసీ సంఘాల నేతలు జి.కృష్ణ, లాల్ కృష్ణ, నీల వెంకటేష్ తదితర నేతలతో , మంగళవారం భేటీ అయ్యారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి హోదాలో జోక్యం చేసుకోవాలని కోరామన్నారు. రాజ్యాంగం ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలకు వాటా, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని రాష్ట్రపతిని కోరినట్లు చెప్పారు. బీసీలకు రావాలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీసీలకు అన్నీ రంగాల్లో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమయిందనీ, ఇంకా పూర్తి స్థాయి న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతి హామీ ఇచ్చినట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఏపీలో బీసీల అభివృద్ధికి, విద్యార్థుల కోసం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఫథకాలను రాష్ట్రపతికి వివరించినప్పుడు, ఆమె సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు.

## పేపర్ లీకేజీలో తన వైఫల్యం బయటపడటంతో కేటీఆర్‌కు మైండ్ దొబ్బింది

-తండ్రీ కొడుకులకు గజకర్ణ గోకర్ణ విద్యలు బాగా తెలుసు
- ప్రజలను మాయ చేసేందుకు డ్రామాలాడటం వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి శ్రీమతి డీకే అరుణ

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో తన వైఫల్యం బయటపడటంతో కేటీఆర్ కు మైండ్ దొబ్బిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి శ్రీమతి డీకే అరుణ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. . కేటీఆర్ ఏం మాట్లాడుతున్నరో ఆయనకే అర్థం కావడం లేదు. రాష్ట్రంలో వాళ్లు తెరిపిస్తామన్న నిజాం షుగర్స్, రేయాన్స్, అజంజాహి, సిర్పూర్ కాగజ్ మిల్లులను తెరిపించడం చేతగాదు కానీ... వైజాగ్ స్టీల్ లో వాటా పెడతామని బోగస్ మాటలు చెబుతావా? అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నిస్తే... తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కిందిది మీద, మీదది కింద అన్నట్లుగా బయ్యారం స్టీల్ అంశాన్ని కేంద్రంపైకి నెట్టే ప్రయత్నం చేసాడని విమర్శించారు.ఒడిశా రాష్ట్రంలో ఉన్న ఐరన్ ఓర్ లకు ఏపీలో ఉండే వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీకి, తెలంగాణకు ఏం సంబంధం ? అదేదో ఈ రెండు లేకపోతే తెలంగాణలో తినడానికి అన్నమే దొరకదనట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నడన్నారు. ఒడిశా రాష్ట్రంలోని మైనింగ్ లో ఎవరు బిడ్డింగ్ వేశారో.. మరి నిజంగా అక్కడ అవినీతి జరిగితే నవీన్ పట్నాయ్ ప్రభుత్వం ఎందుకు నోరు మూసుకుంది? అక్కడేమైనా బీజేపీ ప్రభుత్వం ఉందా? నవీన్ పట్నాయక్ కు తెల్వని బైలడిల్ల మైనింగ్ కుంభకోణం కేటీఆర్ కు ఎట్లా తెలిసిందో ఆయనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యంతో రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకై 30 లక్షల మంది నిరుద్యోగులు మనోవేదనతో ఉన్నారు. యువత మొత్తం కేసీఆర్ ప్రభుత్వంపై కసితో ఉంది. కేవలం లీకు అంశాన్ని డైవర్ట్ చేసేందుకు కేటీఆర్ బైలడిల్ల పేరుతో కొత్త డ్రామాకు తెరదీశారని దుయ్యబట్టారు. తండ్రీకొడుకులకు గజకర్ణ గోకర్ణ విద్యలు బాగా తెలుసు. ప్రజలను మాయ చేసేందుకు డ్రామాలాడటం వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. కానీ ప్రజలకు తండ్రి కొడుకుల డ్రామాలన్నీ తెలిసిపోయినయ్. ఎవరూ వీరి మాటలు నమ్మే పరిస్థితిలో లేరు.





## రచనలకు ఆహ్వానం

కండలు కరిగించే కార్మికులు
చెమటోడ్చి కష్టపడే కర్షకులు
బతుకులను వెల్లబోసే పేదవాళ్ళు
మౌన యంత్రాలై కదిలిపోతున్నా
సమాజం 'శ్రమ'ను గుర్తించటం లేదు.

'శ్రమ'
ఎవరికీ కనిపించని విలువ
ఎవరికీ అర్థంకాని బతుకు

అలాంటి 'శ్రమ'కు గుర్తింపే
శ్రామికుల, కార్మికుల దినోత్సవం
'మేడే'
ఈ సందర్భంగా

"శ్రమ"

అంశంపై వ్యాసాలు, కవితలకు ఆహ్వానం

ఏప్రిల్ 15లోగా మీ వ్యాసాలు, కవితలను పంపగలరు.

నేటినిజం దినపత్రిక,
ఎస్ఆర్‌టి-74, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020.
E-mail : netinijam93@gmail.com

# అంతరిక్ష పరిశోధనలతో విప్లవాత్మక మార్పులు..!

## (12 ఏప్రిల్ 'అంతర్జాతీయ మానవ అంతరిక్ష నౌకాయాన దినం' సందర్భంగా)

అంతరిక్షం అత్యంత అద్భుత రహస్యాల పుట్ట. అంతరిక్ష రహస్యాలను ఆవిష్కరిస్తూ మానవాళి సర్వతోముఖాభివృద్ధికి, భవిష్యత్ తరాల ప్రగతికి అంతరిక్ష వైజ్ఞానిక సాంకేతిక శాస్త్రాలను అన్వేషించడం జరగాలని ఐరాస నమ్ముతోంది. ఇదే క్రమంలో 12 ఏప్రిల్ 1961 రోజున సోవియట్ యూనియన్‌కు చెందిన వ్యోమగామి 'యూరీ గగారిన్' తొలిసారి మానవ అంతరిక్ష విమానం 'వోస్టాక్-1' ద్వారా భూగ్రహం చుట్టు 108 నిమిషాలు ప్రయాణం చేసిన శుభ గడియలకు గుర్తుగా ప్రతి ఏటా 12 ఏప్రిల్‌న 'అంతర్జాతీయ మానవ అంతరిక్ష నౌకాయాన దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ హూమన్ స్పేస్ ఫ్లైట్)' పాటించడం జరుగుతోంది. 12 ఏప్రిల్ 1981 రోజున కూడా తొలి స్పేస్ ఫ్లైట్ 'యస్‌టియస్-1'ను కొలంబియా నుంచి ప్రయోగించడం జరిగింది. ఈ అంతరిక్ష మానవ ప్రయాణంతో మానవాళి సర్వతోముఖాభివృద్ధిలో అంతరిక్ష రహస్యాల గుట్టు విప్పేందుకు, జీవనశైలి సమూల మార్పులకు మార్గం సుగమం అయ్యింది.

### అంతరిక్ష నౌకాయానం చేసిన ముఖ్యులు:

16 జూన్ 1963న జరిగిన మానవ అంతరిక్ష నౌకాయానంలో తొలి మహిళ 'వాలెంటీనా తెరిస్కోవా' పాల్గొని రికార్డులకు ఎక్కడం మనకు తెలుసు. 20 జూలై 1969 రోజున అంతరిక్ష విమానయానం చేసిన 'నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్' చంద్రుడిపై తొలి అడుగులు వేసిన వ్యోమగామిగా అంతరిక్ష చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. 17 జూలై 1975న అమెరికా-రష్యా సంయుక్తంగా 'అపోలో-సోయుజ్' మానవ సహిత అంతరిక్ష విమానం ప్రయోగించడం జరిగింది. 1961 నుంచి నేటి వరకు యూయస్, రష్యా, చైనా దేశాలు 13 ప్రాజెక్టుల ద్వారా మానవ సహిత వైమానిక నౌకల్ని అంతరిక్ష శోధనలకు ప్రయోగించడం జరిగింది. నేటి వరకు 565 వ్యోమగాములు భూకక్ష్యకు చేరడం, 24 మంది భూకక్ష్య దాటి పోవడం, 12 మంది చంద్రమండలం మీద కాలు మోపడం జరిగింది. అంతరిక్షాన్ని, గ్రహ ఉపరితలాలను మానవ శాంతియుత జీవనానికి వినియోగించుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలనే పిలుపుతో 11 ఏప్రిల్ 2011న ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 12 ఏప్రిల్ 2012 నుండి ప్రతి ఏటా 'అంతర్జాతీయ మానవ అంతరిక్ష నౌకాయాన దినం' నిర్వహించటం జరుగుతున్నది.

### అంతరిక్ష పరిశోధనా ఫలాలు:

అంతరిక్ష పరిశోధనల ఫలితంగా నేటి డిజిటల్ యుగపు మానవుడి జీవనశైలిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. భూగ్రహ హరిత సంపదను అంచనా వేయడానికి, కమ్యూనికేషన్ రంగంలో కృత్రిమ ఉపగ్రహాల ప్రయోగం, వాతావరణ సూచనలను అందించే ఉపగ్రహాల ప్రయోగం, అంతరిక్ష స్టేషన్ల ఏర్పాటు, టెలిస్కోపిక్ శోధనలు, మెటీరిల్ సైన్స్, ఎర్త్ సైన్స్, బయోమెడికల్ సైన్స్, భౌతికశాస్త్రం, ఇతర గ్రహ/ఉపగ్రహాలను చేరడం/అన్వేషించడం, సాటలైట్ టెక్నాలజీ విస్తరణ, సాంస్కృతిక ప్రగతి, అంతరిక్ష అద్భుత రహస్యాల శోధన లాంటి అంశాల్లో మానవాభివృద్ధికి అంతరిక్షాన్ని ఓ అద్భుత యానకంగా వాడుకోవడం కొనసాగుతున్నది.

అంతరిక్ష పరిశోధనల్లో మానవ అంతరిక్ష విమానయానం ప్రధాన భూమికను నిర్వహిస్తున్న శుభ వేళ అంతరిక్ష శాస్త్రసాంకేతిక రంగం ఆధునిక మానవాళికి వరంగా మారుతూ, అద్వితీయ సేవలను అందిస్తున్నది. ఇలాంటి అంతరిక్ష శోధనలు మానవాళి సుఖజీవనానికి నూతన దారులు వేయాలని ఆశిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కొత్త రూపాల్లో కరోనా మానవాళిపై విరుచుకుపడుతున్న కరోనా

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎప్పటికప్పుడు కొత్త రూపాల్లో కరోనా మానవాళి పై విరుచుకుపడుతూనే ఉంది. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా దేశంలో కరోనా కేసులు భారీగా వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. గత ఆరు నెలల కాలంతో పోలి స్తే తాజాగా కేసులు పెరగడం అందరిలోనూ ఆందోళనకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే ప్రధాని మోడీ కీలక సమావేశం నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.కాగా గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5880 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు 85076 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 5880 కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశ వ్యాప్తంగా కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 35199 కి చేరింది. గత 24 గంటల వ్యవధిలో మొత్తం 14 మంది కరోనాతో మరణించారు. దీంతో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 530979కి చేరింది. రికవరీ రేటు 98.73 శాతంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.ఈ నేపథ్యంలో కరోనా కేసులు రోజురోజుకి పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేశారు. మరోవైపు కరోనాను ఎదుర్కొనేందుకు వీలుగా సంసిద్దులను చేసేందుకు రెండు రోజులపాటు ఏప్రిల్ 10 11 తేదీల్లో దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతుండటంతో నాలుగో వేవ్ తప్పదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనా చివరి మ్యూటేషన్ ఓమిక్రాన్ సబ్ వేరియంట్ బీఎఫ్.7 ఇప్పుడు వస్తున్న మరో వేరియంట్ ఎక్స్బీబీ 1.16 వంటి వాటితోనే కేసులు పెరుగుతున్నాయని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మాస్కుల వినియోగం చేతులు శుభ్రం చేసుకోవడం సామాజిక దూరం పాటించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో కేసుల తీవ్రత కారణంగా తిరిగి మాస్కుల వినియోగం తప్పనిసరి చేశారు.విదేశాల నుంచి వచ్చే వారికి పరీక్షలు చేస్తున్నారు. హర్యానాలో పాఠశాలల్లో మాస్కును తప్పనిసరి చేశారు. ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో అంత ఇబ్బందికర పరిస్థితులు లేవని చెబుతున్నారు.

# స్టాలిన్ ప్రభుత్వం పిటిషన్‌ను కొట్టివేసింది సుప్రీంకోర్టు-ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తమిళనాడులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ర్యాలీలు నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ర్యాలీలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఎంకే స్టాలిన్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ వి.రామసుబ్రమణియన్, పంకజ్ మిథాల్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావడం, గాంధీ జయంతిని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతించాలని గత ఏడాది అక్టోబర్‌లో తమిళనాడు ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ కోరింది. అయితే, నిషేధిత 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' నుంచి దాడుల ముప్పు ఉందంటూ ఈ ర్యాలీలకు తమిళనాడు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దీంతో మద్రాసు హైకోర్టును ఆర్ఎస్ఎస్ ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు గత ఏడాది నవంబర్‌లో కొన్ని షరతులపై ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతి ఇచ్చింది. అయితే దీనిపై కూడా ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లడంతో ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ డివిజన్ బెంచ్ ఈ ఏడాది ఫిబవరి 10న తీర్పు చెప్పింది. దీనిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ర్యాలీలను పూర్తిగా తాము వ్యతిరేకించడం లేదని, నిఘావర్గాల హెచ్చరికలతోనే వీధివీధిన ర్యాలీలకు అనుమతించడం లేదని చెప్పింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థిస్తూ స్టాలిన్ సర్కార్ పిటిషన్‌ను మంగళవారంనాడు కొట్టివేసింది. దీంతో తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.

# 17న అనంతకు సీఎం జగన్

అమరావతి, ఏప్రిల్ 11:అనంతపురం జిల్లా నార్పలకి ఈ నెల 17న సీఎం జగన్మోహన్ రెడ్డి రానున్నారు. నార్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతి దీవెన పథకం కింద నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలో నగదు జమ చేయనున్నారు. జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక నుంచి సీఎం బటన్ నొక్కి నిధులు జమ చేస్తారు. అనంతరం సభని ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగిస్తారు. సీఎం సభ స్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో పాటు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అనంతపురం ఆర్డీవో మధుసూదన్, ప్రభుత్వ విద్యా సలహాదారు సాంబశివా రెడ్డి,ఎమ్మెల్సీ తలశిల రఘురాం,అడిషినల్ ఎస్పీ నాగేంద్రుడు,డిఎస్పీ ప్రసాద్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు పైలా నరసింహాయ్య పరిశీలించారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా మేడి పాపన్న

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ సమక్షంలో జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడి పాపన్నపిలుపు నిచ్చారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మేడి పాపన్నను జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.తనను ఉత్సవాల కమిటీ చైర్మన్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, తన్నీరు హరీష్ రావు , కొప్పుల ఈశ్వర్, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితారాన ,అందుక సహకరించిన కమిటీ సభ్యులందరికీ నన్ను రాష్ట్రస్థాయి కన్వీనర్ గా నియమించినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చే భారతం దేశం గర్వించేదగ్గ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన కేసీఆర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అలాగే భారతదేశం మొత్తం కూడా తెలంగాణ వైపు చూసే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలని కోరుకుంటూ జయంత్ ఉత్సవాల రాష్ట్ర కన్వీనర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జాతీయ అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత గద్దపాటి భరత్ మాదిగ విజ్ఞప్తి చేసారు.

# గత 9 ఏళ్లలో స్టార్టప్‌లు 300 రెట్లు పెరిగాయని తెలిపిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:కేంద్ర సైన్స్ & టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత);కేంద్ర ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ఇక్కడ మాట్లాడుతూ భారతదేశంలో స్టార్టప్‌లు గత 9 సంవత్సరాలలో 300 రెట్లు పెరిగాయని అన్నారు.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగించారు. కేంద్ర సైన్స్ & టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "నేషనల్ ఇన్నోవేషన్ అవార్డు" కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము "గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్స్"ను ప్రదానం చేశారు.

2014కి ముందు దేశంలో దాదాపు 350 స్టార్టప్‌లు ఉండేవని అయితే 2016లో ప్రధాని నరేంద్ర మోదీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఎర్రకోట నుండి స్పష్టమైన పిలుపునిచ్చి 2016లో ప్రత్యేక స్టార్టప్ స్కీమ్‌ను ప్రారంభించిన తర్వాత వాటి సంఖ్య గణనీయంగా 90,000కు పైగా పెరిగిందని మంత్రి చెప్పారు. ఈ స్టార్టప్‌లలో 100 కంటే ఎక్కువ యునికార్న్ సంస్థలున్నాయి.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ..ప్రధాని మోదీ ఏకకాలంలో ప్రైవేట్ భాగస్వామ్యం కోసం అంతరిక్ష రంగాన్ని ప్రారంభించారని ఆ చర్య కేవలం మూడేళ్లలో అంతరిక్ష రంగంలో 100 కంటే ఎక్కువ స్టార్టప్‌లకు దారితీసిందని అన్నారు. అదేవిధంగా బయోటెక్ స్టార్టప్‌లు దాదాపు 50 నుండి సుమారు 6,000 వరకు పెరిగాయని ఆయన చెప్పారు.

భారత్ యువతలో ప్రతిభ, సామర్థ్యం, ఆవిష్కరణలు, సృజనాత్మకతలకు కొదవ లేదని అయితే వారికి అనుకూలమైన వాతావరణం, సరైన ప్రోత్సాహం లభించ లేదని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. మన గ్రామీణ యువతలో కూడా అపారమైన ప్రతిభ ఉంది. అధికారిక విద్య డిగ్రీ మరియు ఆవిష్కరణ సామర్థ్యాల మధ్య ఎటువంటి సంబంధం లేదు.అది ఈ రోజు ఇచ్చిన అవార్డుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అకడమిక్ డిగ్రీలకే కాకుండా నైపుణ్యానికి ప్రాధాన్యతనిచ్చే జాతీయ విద్యా విధానం 2020ని తీసుకురావడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోదీ కోరినట్లు ఆయన తెలిపారు.

ఈ రోజు ఇవ్వబడిన అవార్డుల స్వభావం మరియు అవార్డు గ్రహీతల ప్రొఫైల్ పరిశీలిస్తే భారతదేశంలో పెద్ద సంఖ్యలో "గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్లు" అందుబాటులో ఉన్నారని రుజువు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. వారు అధికారిక ఉన్నత విద్యను కలిగి ఉండకపోవచ్చు..కానీ విజయవంతమైన కథలను సృష్టించడం వారి జీవనోపాధికి ఆకర్షణీయమైన మార్గాలను రూపొందించుకోవడం వంటి సామర్థ్యాలు వారికి ఉన్నాయి.

"ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" (ఫైన్) నిర్వహణ కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) చేస్తున్న కృషిని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు. సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్‌లను కూడా ప్రోత్సహించడానికి ఇది ఒక ప్రత్యేకమైన ప్రయత్నం అని పేర్కొన్నారు. అధికారిక కోణంలో ఉన్నత విద్యను అభ్యసించని వారు లేదా సైన్స్ విద్యార్థులు కానివారు కూడా స్వాభావికమైన ప్రతిభను మరియు ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత కోసం సహజమైన అభిరుచిని కలిగి ఉంటారు. ఇది వారి జీవనోపాధికి మూలం కూడా కావచ్చు.

జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, విద్యార్థి విభాగంలో వివిధ విభాగాల్లో అవార్డులను ప్రదానం చేశారు. ఈరోజు అవార్డు గ్రహీతలలో ఇద్దరు ఇప్పటికే తమ ఆవిష్కరణలకు పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

# జగనన్న విద్యా కానుక పంపిణీ సక్రమంగా జరగాలి

అమరావతి, ఏప్రిల్ 11:ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేయనున్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్, జగనన్న విద్యా కానుక నోడల్ ఆఫీసర్ సుబ్బారావు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు.

మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పాయింట్ ను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు.

మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చెంచు రామయ్య తో ఆర్ జెడి మాట్లాడారు. సక్రమంగా విద్యా కానుక పంపిణీ జరిగేలా చూడాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆదేశించారు. సుమారు 6000 మంది విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి చేపట్టి ఏడాది పూర్తి.. కాకాణిని అభినందించిన వైకాపా నేతలు..

అమరావతి, ఏప్రిల్ 11: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తయింది. ఈ సందర్భంగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రిని క్యాంప్ కార్యాలయం నందు కలిసి అభినందనలు తెలిపినారు. పార్టీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి మరి కొంతమంది కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. మండల పార్టీ నాయకుల అభిమానం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరులో వైకాపా కన్వీనర్ మెట్టా జన్మదిన వేడుకలు



అమరావతి, ఏప్రిల్ 11: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ముత్తుకూరు మండల కేంద్రం నందు మంగళవారం ఘనంగా జరిగినాయి. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం వద్ద పార్టీ నాయకత్వం ఈ జన్మదిన వేడుకలు జరిపింది. ఈ నేపథ్యంలో మండల ఎంపీపీ గండవరం సుగుణ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. పార్టీ కన్వీనర్ మెట్టాకు పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన చేత కేక్ కట్ చేయించినారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, సర్పంచులు లక్ష్మి , పల్లికొండ పెంచల ప్రతాప్ ముదిరాజ్, అలపాక శ్రీనివాసులు, కావలి విజయ్ కుమార్, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్( అగ్ని) కృష్ణపట్నం, తాళ్లపూడి ఉప సర్పంచ్ లు రాగాల వెంకటేశ్వర్లు, అల్లంపాటి గోపాల్, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు తూపిలి శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, గండవరం సూరి, వైకాపాల ఎంపిటిసి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండవరం మాట్లాడారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో కార్యకర్తల అభ్యున్నతికి పార్టీ కన్వీనర్ మెట్టా పనిచేస్తున్నారని అభినందించినారు. ఈ కార్యక్రమం తర్వాత తాళ్లపూడి లోని మెట్టా విశ్రాంతి భవనం నందు ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌పై బిఆర్ఎస్ మహోద్యమం- విశాఖలో భారీ సభ

అమరావతి, ఏప్రిల్ 11:తెలుగువారి మనోభావాలను కించపరిచేలా కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ శక్తులకు దొడ్డిదారిన కట్టబెట్టాలని చూస్తే భారత రాష్ట్ర సమితి మహాపోరాటానికి శ్రీకారం చుడుతుందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చేపట్టిన దీక్ష 788 రోజుకు చేరింది. దీక్షలో డాక్టర్ తోట చంద్రశేఖర్ పాల్గొని స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను తన అనుయాయుడైన అదానీకి దొడ్డిదారిన అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఉన్న స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించకుండా కడపలో కొత్తగా ఏర్పాటు-చేయబోయే స్టీల్ ప్లాంట్‌కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీ-కరిస్తే ప్లాంట్‌పై ఆధారపడి జీవించే లక్షలాది కుటు-ంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల్ని ఆర్ఎన్ఎల్‌కు బదిలీ చేయించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోడీ నిధులివ్వకుండా గుప్పెడు మట్టి, చెంబుడు నీళ్ళు తెచ్చారని ఎద్దేవా చేశారు. మోడీ చేష్టలు గమనించిన తెలంగాణ సీఎం కేసిఆర్, తాను అమరావతి నిర్మాణానికి ఇవ్వాలనుకున్న రూ.25 కోట్ల చెక్కును తిరిగి తీసుకెళ్లారని గుర్తుచేశారు.

రూ.45 లక్షల కోట్లు-న్న జాతీయ బడ్జెట్ నుండి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం ఐదు వేలకోట్ల నిధులు కేటాయించలేదా అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ఆస్తులు తెలుగు ప్రజల ఆస్తులని మోడీ గుర్తించాలన్నారు. కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లాలని ఇప్పటికే రాష్ట్ర హ్యాంమంత్రి దృష్టికి తీసుకెళ్లమన్నారు. బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తెలంగాణా ప్రభుత్వం తరపున బిడ్ వేసేందుకు సిద్దమయ్యారని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు బీఆర్ఎస్ కేంద్రాన్ని ఢీ కొట్టేందుకు వెనుకాడబోదని హెచ్చరించారు.

త్వరలో విశాఖలో కేసీఆర్ భారీ బహిరంంగ సభ

విశాఖనగరంలో త్వరలో బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసిఆర్‌తో భారీ బహిరంగ సభ నిర్వహించేలా పార్టీ శ్రేణులు సమాయత్తమౌతున్నాయన్నారు. బీజేపీ హఠావో దేశ్ బచావో అంటూ దేశ ప్రజల్లో చైతన్యం మొదలైందని ఘాటు-గా విమర్శించారు.బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత,మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కలసి వచ్చే ఏ పార్టీతో నైనా కలసి నడిచేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. తొలుత విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నేతలు తమ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన తోట చంద్రశేఖర్‌కు ఘనస్వాగతం పలికారు. జై కేసీఆర్, జై తోట అనే నినాదాలతో దీక్ష శిబిరం వద్ద హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట సమితి అధ్యక్షుడు ఆదినారాయణ, ఐఎన్‌టియుసి నేత మంత్రి రాజశేఖర్, బిఆర్ఎన్ నాయకులు గాదె బాలాజీ, తలారి సురేష్, తాడువాక రమేష్ నాయుడు, కారణం రామ్మోహన్ నాయుడు, బిఆర్ఎస్ శ్రేణులు, స్టీల్ ప్లాంట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


ఆహ్వానము

TELANGANA PUBLIC LIBRARIES DEVELOPMENT ASSOCIATION
తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
(Regd. No. 155/2022)
మరియు
తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
సంయుక్త ఆధ్వర్యములో

కవి సమ్మేళనం

తేది 12-04-2023 న సా॥ 4-00 గం॥లకు రవీంద్ర భారతి (మినీ హాలు) హైదరాబాద్‌లో
కొక్కుల దేవేందర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది.

ముఖ్య అతిథులు

డా॥ ఆయాచితం శ్రీధర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్
శ్రీ జూలూరి గౌరి శంకర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి
డా॥ మామిడి హరికృష్ణ గారు, సంచాలకులు, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ
డా॥ పత్తిపాక మోహన్ గారు, రీజినల్ మేనేజర్, సౌత్ ఇండియా, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం
శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి గారు, ఉప సంచాలకులు, తెలుగు విశ్వవిద్యాలయం
డా॥ బండారు సుజాత శేఖర్ గారు, బతుకమ్మ పాటల పరిశోధకురాలు

ఆత్మీయ అతిథులు

సేవా రత్న డా॥ ఎస్.యం. హుస్సేనీ (ముజీబ్) గారు, అధ్యక్షులు, TNGOS Union Hyderabad Dist.
శ్రీమతి కే. ప్రసన్న రాంమూర్తి గారు, చైర్‌పర్సన్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ

కవి సమ్మేళనం నిర్వహణ

శ్రీ చిక్కా రామదాసు గారు, అధ్యక్షులు - తెలుగు సాహిత్య కళా పీఠం

కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు

శ్రీ కందుకూరి శ్రీరాములు గారు
శ్రీ కందాళై రాఘవాచార్య గారు
శ్రీమతి దేవనపల్లి వీణావాణి గారు
శ్రీ కోట్ల వేంకటేశ్వర్ రెడ్డి గారు
శ్రీ వేణు నక్షత్రం గారు
శ్రీ దాసరి మోహన్ గారు
శ్రీ వేణుశ్రీ గారు
శ్రీ గజవెల్లి దశరథ రామయ్య గారు
శ్రీమతి బండారు పుష్పలత గారు
శ్రీ రూప్ కుమార్ డబ్బీకార్ గారు
డా॥ బోనాల ప్రకాష్ గారు
శ్రీ చిక్కా శంకర్ గారు
శ్రీ యెనుగంటి నవనీత రావు గారు
శ్రీమతి వడ్డేపల్లి విజయలక్ష్మి గారు
శ్రీ చిక్కా నర్సింహ్మలు గారు
డా॥ మండల స్వామి గారు
శ్రీ తంగెళ్లపల్లి కనకాచారి గారు
శ్రీ వైద్యం భాస్కర్ గారు
శ్రీ కె.ఎల్. కామేశ్వర్ రావు గారు
శ్రీ పెద్దూరి వెంకట దాసు గారు
శ్రీ సాధనాల వెంకటస్వామి నాయుడు గారు
శ్రీమతి యం. అరుణ కుమారి గారు
శ్రీ నక్క హరికృష్ణ గారు
శ్రీ టి. ఆశీర్వాదం గారు
శ్రీ వంగరి విష్ణు గారు

కందుకూరి శ్రీరాములు, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
డా॥ బెల్లంకొండ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
దాచేపల్లి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
కొక్కుల దేవేందర్, వ్యవస్థాపకులు, అధ్యక్షులు, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం, సెల్ : 9396360081

# ఆసియాలో నిర్మిస్తున్న అతి పొడవైన సొరంగం జోజిలా టన్నెల్ నిర్మాణ ప్రగతిని జమ్మూ, కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హాతో కలిసి పరిశీలించిన శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:జోజిలా టన్నెల్ నిర్మాణ ప్రగతిని జమ్మూ, కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా తో కలిసి ఈ రోజు కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ పరిశీలించారు. అన్ని వాతావరణ పరిస్థితుల్లో లడఖ్‌కు రవాణా సౌకర్యం కల్పించడానికి వీలుగా జోజిలా టన్నెల్ నిర్మాణాన్ని చేపట్టారు. రవాణా, రహదారులపై ఏర్పాటైన పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సభ్యులు జోజిలా టన్నెల్ ను పరిశీలించారు.

జమ్మూ కాశ్మీర్‌లో 25000 కోట్ల రూపాయల ఖర్చుతో 19 సొరంగాలు నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా 6800 కోట్ల రూపాయల ఖర్చుతో జోజిలా సొరంగం నిర్మాణాన్ని చేపట్టారు. 13.14 కిలోమీటర్ల పొడవున టన్నెల్, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇది 7.57 మీటర్ల ఎత్తున గుర్రపు నాడా ఆకారంలో సింగిల్-ట్యూబ్, 2-లైన్ల రహదారి గా జోజిలా సొరంగం నిర్మాణాన్ని చేపట్టారు. ఇది కాశ్మీర్‌లోని గందర్‌బాల్, లడఖ్‌లోని కార్గిల్ జిల్లాలోని ద్రాస్ పట్టణం మధ్య హిమాలయాలలోని జోజిలా పాస్ మీదుగా వెళ్తుంది. ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్ట్ స్మార్ట్ టన్నెల్ (రాఅంఅం) వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. ఆస్ట్రియన్ సాంకేతిక పరిజ్ఞానం దీనిని నిర్మించారు. ఇందులో సీసీటీవీ, రేడియో నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా, వెంటిలేషన్ వంటి సదుపాయాలు ఉంటాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ప్రభుత్వానికి 5000 కోట్ల రూపాయలకు పైగా నిర్మాణ వ్యయం ఆదా అయింది.

13,153 మీటర్ల జోజిలా టన్నెల్ ప్రాజెక్టు నిర్మాణాన్ని దశలవారీగా చేపడతారు. 4,821 మీటర్ల ప్రధాన జోజిలా సొరంగ మార్గం మొత్తం 810 మీటర్ల పొడవునా 4 కల్వర్టులు, 4 నీల్‌గ్రార్ సొరంగాలతో ఉంటుంది. 2,350 మీటర్లు 8 కట్ , కవర్ తో,మూడు 500 మీటర్లు, 391 మీటర్లు. 220 మీటర్ల నిలువు వెంటిలేషన్ షాఫ్ట్ తో ప్రతిపాదించారు. ఇప్పటి వరకు జోజిలా సొరంగ మార్గం పనులు 28% వరకు పూర్తయ్యాయి.

జోజిలా సొరంగ మార్గం నిర్మాణం పూర్తయితే లడఖ్ ప్రాంతానికి అన్ని వాతావరణ పరిస్థితుల్లో రవాణా సౌకర్యం కలుగుతుంది. ప్రస్తుతం జోజిలా పాస్ దాటడానికి దాదాపు మూడు గంటల సమయం పడుతోంది. జోజిలా సొరంగ మార్గం పూర్తైన తర్వాత ప్రయాణ సమయం 20 నిమిషాలకు తగ్గుతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో ఇంధన వినియోగం భారీగా తగ్గుతుంది.

జోజిలా పాస్ అత్యంత ప్రమాదకరమైన ప్రాంతం. ప్రతి ఏడాది ఇక్కడ పెద్ద పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. జోజిలా సొరంగ మార్గం పూర్తైన తర్వాత ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. కాశ్మీర్ లోయ, లడఖ్ ప్రాంతానికి ఏడాది పొడువునా రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల లడఖ్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పర్యాటకుల సంఖ్య పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. వస్తువుల రవాణా సులభంగా జరుగుతుంది. అవసరమైన సమయాల్లో సాయుధ దళాలు వేగంగా చేరడానికి అవకాశం కలుగుతుంది.

# ఓరుగల్లులో ఐపీఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్..




వరంగల్, ఏప్రిల్ 11: దేశవ్యాప్తంగా జోరుగా, ఉత్సాహంగా సాగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ లు ఊపందుకుంటున్నాయి. మ్యాచ్ ల ప్రారంభంకు ముందే బెట్టింగ్ దందాకు తెరలేపుతున్నారు. మ్యాచ్ లు, బ్యాట్స్ మెన్, బౌలర్ల పైనే కాక బాల్ బాల్ కు బెట్టింగ్స్ కాస్తున్నారు. సరిగ్గా ఇలాగే ఓరుగల్లు నగర శివారులో ముగ్గురు సభ్యుల ముఠా గుట్టుగా, క్రికెట్ బెట్టింగ్స్ కాస్తూ అక్రమ దందాకు తెర లేపారు. ఈ విషయంపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. టాస్క్ ఫోర్స్ ఏసీపీ డాక్టర్ ఎం.జితేందర్ రెడ్డి సారథ్యంలో మెరుపు దాడి చేసి, చట్టవిరుద్ధంగా సాగుతున్న క్రికెట్ బెట్టింగ్ భాగోతాన్ని బట్టబయలు చేశారు.

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారంకు చెందిన ఆటో డ్రైవర్ లవుడ్య రాజేందర్ ఇంటిపై దాడి చేసి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంను బహిర్గత పరిచారు. డైమండ్ ఎక్స్ సి హెచ్9 పోర్టల్ అండ్ స్ప్రింటర్స్ బుక్ లో బెట్టింగ్ కాసిన 68 వేల నగదు, 3 మొబైల్ ఫోన్స్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. లవుడ్య రాజేందర్, హన్మకొండ గుండ్ల సింగారంకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ కొర్ర.ప్రమోద్ (29), హన్మకొండ, వాజ్ పాయ్ కాలనీకి చెందిన సయ్యద్ అంకుస్ (35) లను అరెస్ట్ చేశారు. ఇంకా అదాలత్, చోట మసీద్ కు చెందిన హోటల్ వ్యాపారి సునావత్ తిరుపతి (30), హసన్ పర్తికి చెందిన చిత్తరి కోటిలింగం లు పరారీలో ఉన్నారు.

తదుపరి చర్యల కోసమై కేయు పోలీసులకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ కె.శ్రీనివాస రావు, ఎస్సై లు లవన్ కుమార్, ఎండి.నిస్సార్ పాషా, బి.శరత్ ల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

# ఢిల్లీలో బిజిబిజీగా కిరణ్ రెడ్డి.. కీలక పదవి ఇవ్వబోతున్నారా..!

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాషాయ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. బీజేపీ తీర్థం పుచ్చుకున్న మరుసటిరోజే ఢిల్లీలో వరుస భేటీలతో బిజిబిజీ అయ్యారు. హస్తినలో బీజేపీ పెద్దలతో కిరణ్ రెడ్డి వరుసగా భేటీ అవుతుండటంతో ఏపీ రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకుంటాయంటూ ఒక్కసారిగా వార్తలు గుప్పుమంటున్నాయి. అంతేకాదు.. ఏపీ బీజేపీకి ఆయనే ఆశా 'కిరణ్' అన్నట్లుగా కమలనాథులు పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఇదిగో కిరణ్ రెడ్డికి ఫలానా పదవి ఇవ్వబోతున్నారని మీడియాలో, సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఎంపీగా కడప జిల్లాలో కీలకమైన ఓ పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేస్తారని కూడా చర్చ నడుస్తోంది. ఇంతకీ ఢిల్లీలో కిరణ్ రెడ్డి ఎవరెవర్ని కలిశారు..? ఎందుకు కలిశారు..? ఆయనకు ఏ పదవి ఇస్తారనే వార్తలొస్తున్నాయ్..? కాషాయ కండువా కప్పుకున్న మరుసటి రోజే కిరణ్ రెడ్డి బిజిబిజీ అయిపోయారు. హస్తిన వేదికగా బీజేపీ పెద్దలతో వరుస భేటీలవుతూ దేశ రాజకీయాల్లో మరో హాట్ టాపిక్ అయ్యారు. మొదట కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో కిరణ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఏపీ రాజకీయాలపై, ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాలపై నిశితంగా చర్చించారని సమాచారం. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాజకీయాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు తెలియవచ్చింది. కర్ణాటక ఎన్నికల్లో పనిచేసే అంశాల మీద కూడా కిరణ్‌తో అమిత్ షా, బీఎల్ సంతోష్ చర్చించినట్లు లీకులు వస్తున్నాయి. అనంతరం మాజీ సీఎం యడియూరప్పతో రాజకీయ పరిస్థితులపై కిరణ్ చర్చించారు. కన్నడ నాట త్వరలోనే ఎన్నికలు కూడా ఉండటంతో దీనిపై చర్చకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. పార్టీలో చేరిన సాయంత్రమే బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో కూడా భేటీ అయ్యారు. నిన్న, ఇవాళ ఇలా వరుస భేటీలతోనే కిరణ్ రెడ్డి బిజిబిజీగా గడుపుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లోనే ఆయనకు కీలక బాధ్యతలు కూడా కట్టబెట్టబోతున్నారని కూడా చర్చ నడుస్తోంది. మరోవైపు కర్ణాటకలో తెలుగు మూలాలు ఉన్న నియోజకవర్గాల్లో కిరణ్‌తో ఎన్నికల ప్రచారం కూడా చేయించాలని బీజేపీ భావిస్తోందట. అంటే ప్రస్తుతానికి కిరణ్ సేవలను ప్రచారానికి బీజేపీ ఉపయోగించుకోనుందన్న మాట.

ఏమిటా పదవి.. ?

రాజకీయంగా అపార అనుభవం ఉన్న కిరణ్‌కు కీలక పదవి ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. త్వరలోనే జాతీయ కార్యదర్శి పదవి ఇచ్చే ఛాన్స్ ఉన్నట్లు హస్తినలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక ఎన్నికల్లోనూ కిరణ్‌కు బాధ్యతలు కట్టబెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రానున్న ఎన్నికల్లో ఎంపీగా పోటీచేయించాలని కమలనాథులు భావిస్తున్నారట. అది కూడా కడప జిల్లాలో కీలక పార్లమెంట్ స్థానమైన రాజంపేట నుంచి బరిలో దింపాలని పెద్దలు అనుకుంటున్నారట. అయితే కిరణ్ రెడ్డికి కూడా ఇదే ఆలోచన ఉందట. అమిత్ షాతో భేటీలో భాగంగా కిరణ్‌కు పలు సూచనలు, సలహాలు అందినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలతో టచ్‌లోకి వెళ్లాలని కిరణ్‌కు షా సూచించినట్లుగా సమాచారం. ఈ వార్తలతో నల్లారి అభిమానులు, కార్యకర్తలు ఆనందంలో మునిగితేలుతున్నారు. సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున అభినందనలు కూడా చెబుతున్నారు. ఈయనకు పదవి ఇస్తే మాత్రం ఏపీ రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోమువీర్రాజుకు కూడా ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో మార్పులు కచ్చితంగా ఉంటాయని.. సమాలోచనలు చేసిన తర్వాత అధికారిక ప్రకటన ఉండొచ్చని తెలుస్తోంది.మొత్తానికి చూస్తే.. ఢిల్లీలో జరిగిన ఈ వరుస భేటీలతో కిరణ్ రెడ్డికి త్వరలోనే శుభవార్తే ఉంటుందని మాత్రం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఫైనల్‌గా ఆ వార్త ఎప్పుడు ఉంటుంది..? ఇంతకీ కమలనాథుల నుంచి వచ్చే ఆ పదవేంటో.. ఎంపీగా పోటీచేయడంపై క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే మరి.

# ఎండ దెబ్బకు పగిలిన కొండ బరువు ఎంతో చెప్పిన అధికారులు



కర్నూలు ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జిల్లా గోనెగండ్లలోని ఎస్సీకాలనీలో ఎండల దెబ్బకు పగిలిపోయిన నర్సప్ప కొండ రాయికి అధికారులు కొలతలు వేశారు. కొండరాయి ఆరువేల టన్నుల బరువు, 50 అడుగుల ఎత్తు, 50 అడుగుల వెడల్పు ఉందని అంచనా వేశారు. ఈ కొండ రాయి 500 ఏళ్ల నాటిదని నిర్ధారించారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే తొలగింపు పనులు మొదలుపెట్టనున్నారు.రెండు రోజుల క్రితం నర్సప్ప కొండరాయి ఎండ ధాటికి బాంబు పేలిన విధంగా శబ్దం చేస్తూ పగిలింది. ఆ ప్రాంతంలో బహిర్భూమికి వచ్చిన కాలనీ వాసులు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో భయాందోళనకు గురయ్యారు. ఆ తరువాత కొండ పగిలినట్లు గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం కొండకు వచ్చిన క్రాక్స్ క్రమం క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కొండ క్రాక్స్ ఏమేరకు పెరుగుతుందనే దానిపై రెవెన్యూ అధికారులు దృష్టిపెట్టారు. కొండను టెక్నికల్ తొలగిస్తేనే ఎలాంటి ప్రమాదం ఉండదని అధికారులు అంచనాకి వచ్చారు. కొండ పక్కనే ఉన్న ఇళ్ల మైపు వాలినట్లు ఉన్న నేపథ్యంలో కొంచెం కదిలించినా ఇళ్లపై పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఇళ్ళ మీద పడే అవకాశం ఉండడంతో ఎస్సీ కాలనీని అధికారులు డేంజర్ జోన్‌గా ప్రకటించారు. కొండ రాళ్ళు పగిలిన ప్రదేశం చుట్టూ ఉన్న 50 ఇళ్లను ఖాళీ చేయించి వారికి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ కాలనీవాసులకు గత రాత్రి పునరావాసం కల్పించారు. అయితే ప్రమాదకరంగా ఉన్న బండ రాయిని త్వరగా తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కాగా... కొండరాళ్ల మధ్య పగుళ్లను సిమెంట్‌తో పూడ్చివేసి.. ఏటవాలుగా వాలిన కొండరాయికి కింది భాగంలో 12 అడుగుల వరకు ఐరన్ పోల్స్ సపోర్టుగా ఉంచి... ఖాళీ ప్రదేశంలో కాంక్రీట్ బెడ్‌తో పూడ్చాలని అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు. కొండ పూడ్చే పనులపై ఉన్నతాధికారుల దృష్టికి ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తీసుకెళ్లారు. ఈరోజు సాయంత్రానికి ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వచ్చే అవకాశం ఉందని.. అనుమతులు రాగానే పనులు మొదలుపెడతామని ఆదోని సబ్‌కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా కొండను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు.

# వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు

చెన్నై అబరిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: విద్యుత్ చౌర్యం, రీడింగ్‌ల లో అవకతవకలు అడ్డుకొనే లా గృహాలు, దుకాణాలు, వాణిజ్య సంస్థలకు స్మార్ట్ మీటర్లుఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా స్థానిక టి.నగర్‌లో 1.42 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే పనులను ప్రయోగాత్మకంగా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వ ఆమోదం తెలిపింది. స్మార్ట్ మీటరు ఏర్పాటుకు రూ.6 వేలు వెచ్చించేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వినియోగదారుల నుంచి ఎలాంటి నగదు వసూలు చేయమని విద్యుత్ బోర్డు తెలిపింది.

# జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కలిసి జెడ్‌మోర్ టన్నెల్‌ను పరిశీలించిన నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సమక్షంలో కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు రవాణా రహదారులపై పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు శ్రీనగర్-లేహ్ హైవేపై నిర్మించిన జెడ్?మోర్ టన్నెల్‌ను నేడు పరిశీలించారు. జమ్మూకశ్మీర్‌లో రూ.25 వేల కోట్లతో 19 సొరంగాలు నిర్మిస్తున్నారు. ఇందులోభాగంగా రూ.2680 కోట్లతో 6.5 కిలోమీటర్ల మేర జెడ్ మోర్హ్‌టన్నెల్, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కాశ్మీర్‌లోని గందర్‌బల్ జిల్లాలో గగాంగిర్ సోనామార్గ్ మధ్య పర్వత హిమానీనదం థాజివాస్ గ్లేసియర్ కింద ఈ 2-లేన్ రహదారి సొరంగం నిర్మించబడింది. జెడ్ మోర్హ్‌టన్నెల్ ప్రాజెక్ట్ కింద, మొత్తం పొడవు 10.8 మీటర్ల పొడవు గల ప్రధాన సొరంగం, సవరించిన గుర్రపు షూ ఆకారం ఎస్కేప్ సొరంగం మొత్తం పొడవు 7.5 మీటర్లు, డీ- ఆకారపు వెంటిలేషన్ టన్నెల్ మొత్తం పొడవు 8.3 మీటర్లు, మొత్తం పొడవు 2 ప్రధాన కల్వర్టులు 110 మీటర్లు 270 మీటర్లు, మొత్తం 30 మీటర్ల పొడవు గల 1 చిన్న కల్వర్టు ప్రతిపాదించబడింది. ఇప్పటి వరకు జెడ్ మోర్హ్‌టన్నెల్ 75శాతం పనులు పూర్తయ్యాయి. డిసెంబర్ 2023 నాటికి ఈ సొరంగాన్ని అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జెడ్ మోర్హ్ టన్నెల్‌లో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేయబడింది, ఇది ట్రాఫిక్‌ను నియంత్రించడాన్ని సులభతరం చేస్తుంది. దీనితో పాటు, ప్రత్యేక ఎస్కేప్ టన్నెల్ ద్వారా ట్రాఫిక్ సులభతరం చేయబడుతుంది. జెడ్ మోర్హ్‌రంగం సోనామార్గ్ పర్యాటక పట్టణానికి అన్ని వాతావరణ కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల సమయంలో ఉత్పన్నమయ్యే చెత్తను దారి పక్కన సౌకర్యాలు ప్రాంత అభివృద్ధికి ఉపయోగించారు. జెడ్ మోర్హ్‌రంగం ప్రాంతం వ్యూహాత్మకంగా ముఖ్యమైనది, దీని నిర్మాణం శ్రీనగర్ కార్గిల్ మధ్య ప్రయాణం సులువుగా మారుతుంది. శ్రీనగర్ లేహ్ మధ్య ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుంది. ఈ సొరంగం మొత్తం ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. థాజివాస్ హిమానీనదం సింధ్ నదిపై వైట్‌వాటర్ రాఫ్టింగ్ వంటి కార్యకలాపాలతో సహా సోనామార్గ్‌లోని పర్యాటకానికి మేలు జరుగుతుంది.

# ఏపీ ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిన కేంద్రం

పల్నాడు జిల్లా ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ ప్రత్యేక హోదా కు కేంద్రం పంగనామాలు పెట్టిందని, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలిచ్చిందని మాజీ రాజ్యసభ సభ్యుడు ఏన్ తులసిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిం చారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఏపీ రాష్ట్రానికి తీరని ద్రోహం, అన్యాయం చేసింద న్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికి, పోలవరం ప్రాజెక్టు)ను బీజేపీ ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని, దేశాన్ని అప్పుల భారత్ చేసిందని దుయ్యబట్టారు. దేశాన్ని ఇద్దరు గుజరాతీలు అమ్మేశారని.. ఇద్దరు గుజరాతీలు కొనేశారని తులసిరెడ్డి అన్నారు. బీజేపీ పాలనలో దేశానికి అచ్చే దిన్‌కు బదులుగా చచ్చే దిన్ దాపురించిందన్నారు. నరేంద్ర మోడీ చేతిలో చంద్రబాబు పవన్ కల్యాణ్ జగన్మోహన్ రెడ్డి కీలు బొమ్మలుగా మారారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అరు సూత్రాలు అమలు చేసి అభివృద్ధి చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం లో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, కాంట్రాక్టర్లు, సర్పంచులు రగిలి పోతున్నారని.. 'జగన్ మా దరిద్రం.. జగన్ మా శని' అని ప్రజలు అంటున్నారన్నారని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.

# మహాత్మా పూలే మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి.. కలెక్టర్



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11:మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీవితాన్ని సమాజం కోసం అంకితం చేసిన వారు మహనీయులవుతారన్నారు. ఏప్రిల్ మాసంలో అనేక మంది మహనీయులు జన్మించారని, ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, 11న మహాత్మ జ్యోతిబాపూలే, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నామన్నారు. వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరూ మహనీయులుగా కీర్తించబడుతున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.

సుమారు 100-150 సంవత్సరాలకు పూర్వం సమాజంలో అంటరానితనం, అవిద్య వంటి ఎన్నో సాంఘీక దురాచారాలను అప్పట్లోనే ఎదుర్కొని విద్య కోసం, ప్రత్యేకించి మహిళా విద్య, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడిస్తే మన జీవితాలకు సంతృప్తి కలుగుతుందని, వారి జీవిత ఆశయాలను నెరవేర్చడంలో నలుగురికి సహాయపడే అవకాశం కలుగుతుందని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని, ఇందుకు ప్రతి ఉద్యోగి విధుల పట్ల పునరంకితమై నలుగురికి ఉపయోగపడే పనులు చేయాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ.. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, జిల్లా అధికారులు, ఆర్డీవో అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# జాతీయ స్థాయి ఆద్మీ పార్టీ గుర్తింపు పట్ల కేజ్రీవాల్ హర్షం

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : స్వల్ప కాలంలోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించడం అద్భుతమని ఆ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది ప్రజల ఆశలు ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల విశ్వాసంగా మారాయన్నారు. ప్రజలు తమకు పెద్ద బాధ్యతను ఇచ్చారని తెలిపారు. దేవుని ఆశీర్వాదంతో ఈ బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తామని చెప్పారు.ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ పార్టీ గుర్తింపును ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేజ్రీవాల్ సంబరాలు చేసుకున్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతి వ్యతిరేక శక్తులతో పోరాడుతున్నందుకు జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశ ప్రగతిని అడ్డుకోవాలని కోరుకునే దేశ వ్యతిరేక శక్తులంతా ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకమని చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జైలులో ఉన్న ఆ పార్టీ నేతలు సత్యేందర్ జైన్, మనీశ్ సిసోడియాలను గుర్తు చేశారు. జైలుకు వెళ్లడానికి భయపడేవారు పార్టీని వదిలిపెట్టాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ పార్టీలో చేరాలని ప్రజలను కోరారు. తమకు దేవుని మద్దతు ఉందన్నారు. నిఖార్సయిన నిజాయితీ, దేశభక్తి, మానవత్వం తమ పార్టీకి మూడు స్తంభాలని చెప్పారు.కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఎలక్షన్ సింబల్స్ (రిజర్వేషన్ & అలాట్‌మెంట్) ఆర్డర్, 1968లోని పారా 6 ప్రకారం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్సీపీ,సీపీఐ,టీఎంసీ పార్టీలు జాతీయ హోదాను కోల్పోయాయని ప్రకటించింది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ కి జాతీయ హోదాను ప్రకటించింది. మరోవైపు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ప్రకటించిన కేసీఆర్‌కు ఈసీ షాకిచ్చింది. ఏపీలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ గుర్తింపును తొలగించింది. బీఆర్ఎస్ తెలంగాణలో మాత్రమే రాష్ట్ర పార్టీగా కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాభారత్‌కు స్వాతంత్ర్యం రాకముందే ఏర్పాటైంది. 1964లో సీపీఐ, సీపీఐ(ఎం) విడిపోయాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) పశ్చిమబెంగాల్, త్రిపుర, కేరళలో అధికారంలోకి రాగలిగింది. అయితే సీపీఐకి మాత్రం కొన్ని రాష్ట్రాల్లో ఉనికి ఉంది. సీపీఐ క్రమంగా ప్రాభవం కోల్పోయి చివరకు జాతీయ పార్టీ హోదాను కోల్పోయింది. సీపీఐకి డి.రాజా ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. నారాయణ సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉంది. మమతా బెనర్జీ టీఎంసీ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సభ్యులున్నా జాతీయ పార్టీ గుర్తింపును కాపాడుకునే స్థాయిలో లేరు.ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీతో పాటు పంజాబ్‌లో అధికారంలో ఉంది. గుజరాత్‌లో తక్కువ సీట్లు వచ్చినా ఓట్ షేర్ గణనీయంగా ఉండటంతో జాతీయ హోదా దక్కింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఆప్‌కు ఉనికి ఉంది.

# భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి 24టి7 నాణ్యమైన, నమ్మదగిన మరియు సరసమైన విద్యుత్ సరఫరా అవసరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:కేంద్ర విద్యుత్ మరియు ఎన్ఆర్ఈ మంత్రి శ్రీ ఆర్.కె. సింగ్ ఈరోజు రాష్ట్రాలు మరియు రాష్ట్ర విద్యుత్ వినియోగాలతో జరిగిన సమీక్ష ప్రణాళిక మరియు పర్యవేక్షణ (ఆర్‌పిఎం) సమావేశానికి అధ్యక్షత వహించారు. 2023 ఏప్రిల్ 10 & 11 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశానికి విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణ పాల్, సెక్రటరీ (పవర్) శ్రీ బి. ఎస్. భల్లా, సెక్రటరీ (ఎంఎన్ఆర్ఇ), అడిషనల్ చీఫ్ శ్రీ అలోక్ కుమార్‌తో పాటు రాష్ట్రాల సెక్రటరీలు/ సెక్రటరీలు/ ప్రిన్సిపల్ సెక్రటరీలు/ సెక్రటరీలు (పవర్/ ఎనర్జీ) మరియు స్టేట్ పవర్ యుటిలిటీస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వృద్ధిలో ఆచరణీయమైన మరియు ఆధునిక విద్యుత్ రంగ ప్రాముఖ్యతను శ్రీ ఆర్.కె.సింగ్ వివరించారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే దేశంలోని విద్యుత్ వినియోగదారులందరికీ 24ఓ7 నాణ్యమైన, విశ్వసనీయమైన మరియు సరసమైన విద్యుత్ సరఫరా అవసరమని ఆయన స్పష్టం చేశారు. రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్),అడిషనల్ ప్రుడెన్షియల్ నార్మ్స్ మరియు లేట్ పేమెంట్ సర్‌చార్జ్ (ఎల్‌పిఎస్) రూల్స్ 2022 వంటి పలు కార్యక్రమాల క్రింద విద్యుత్ మంత్రిత్వ శాఖ సూచించిన సంస్కరణ చర్యలను చాలా డిస్కామ్‌లు అమలు చేయడం ప్రారంభించాయని సమావేశంలో హైలైట్ చేయబడింది. ఈ సంవత్సరం పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్లు సుంకాల ఉత్తర్వులను సకాలంలో జారీ చేశాయి మరియు ఇంధనం మరియు విద్యుత్ కొనుగోలు వ్యయ సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ)ని కూడా అమలు చేశాయి. టారిఫ్ ఖర్చులను ప్రతిబింబించేలా ఉండాలని మరియు డిస్కమ్‌లు ఆచరణీయంగా ఉండటానికి రెగ్యులేటరీ కమిషన్‌లు ఆచరణాత్మక నష్ట తగ్గింపు పథాలను అనుసరించాలని నొక్కి చెప్పబడింది. జూన్ 2022లో మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిన లేట్ పేమెంట్ సర్‌ఛార్జ్ రూల్స్ 2022 నుండి డిస్కమ్‌లు అలాగే జెన్‌కోలు ప్రయోజనం పొందాయని ఆయన పేర్కొన్నారు. సరైన సబ్సిడీ అకౌంటింగ్ ప్రాముఖ్యతను కూడా మంత్రి వివరించారు. ఆలస్యమైన బిల్లింగ్ మరియు చెల్లింపుల సమస్యలను అధిగమించడానికి స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటరింగ్ ఒక్కటే పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ సమావేశంలో విద్యుత్ పంపిణీ రంగ పథకాల కోసం ఇంటిగ్రేటెడ్ వెబ్ పోర్టల్‌కు చెందిన ఆర్‌డిఎస్ఎస్ మాడ్యూల్‌ను కూడా గౌరవనీయులైన మంత్రి ప్రారంభించారు. ఈ పోర్టల్ అన్ని పంపిణీ రంగ పథకాల పర్యవేక్షణలో విప్లవాత్మక మార్పులు చేస్తుంది. ఈ వినూత్న ప్లాట్‌ఫారమ్ ఆర్‌డిఎస్ఎస్‌తో సహా విద్యుత్ పంపిణీ పథకాల అమలుపై రియల్‌టైమ్ అప్‌డేట్స్‌ను అందిస్తుంది. పారదర్శకత మరియు సామర్థ్యాన్ని అనుమతిస్తుంది. ఈ సందర్భంగా గౌరవ మంత్రి 11వ ఇంటిగ్రేటెడ్ రేటింగ్ ఆఫ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీస్ - 2022, డిస్కమ్‌ల 2వ కన్స్యూమర్ సర్వీస్ రేటింగ్ - 2022 మరియు స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్ - 2022ని కూడా ప్రారంభించారు. 24 డిస్కమ్‌ల ఇంటిగ్రేటెడ్ రేటింగ్‌లు గత సంవత్సరాల కంటే మెరుగుపడ్డాయి. నాలుగు డిస్కామ్‌లు ఎంఈఎస్‌కామ్, సిహెచ్ఈ కామ్‌డజీఈఎస్‌కామ్ మరియు ఏపీ ఈస్టర్న్ డిస్కమ్‌లు 3 నోచ్‌ల ద్వారా చెప్పుకోదగ్గ అభివృద్ధిని కనబరిచాయి. అలాగే మరో 8 డిస్కమ్‌లు ఎంఎస్ఈడీసీఎల్,ఏపిడిసిఎల్, అజ్మీర్, కెఎస్ఈబి, హెస్కామ్, బెస్కామ్, ఒడిశా సౌత్ మరియు ఒడిశా నార్త్ డిస్కమ్‌లు తమ రేటింగ్‌ల్లో 2 నాచ్‌లు మెరుగుపర్చుకున్నాయి. అదేవిధంగా 24 డిస్కామ్‌ల వినియోగదారుల సేవా రేటింగ్‌లు కూడా మునుపటి సంవత్సరం రేటింగ్‌ల కంటే మెరుగుపడ్డాయి.

ఆర్‌డీఎస్ఎస్ పరిధిలోని రాష్ట్రాల్లో పురోగతి స్థితిని సదస్సులో సమీక్షించారు. ఈ పథకం కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు పంపిణీ రంగ ఆర్థిక సాధ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్‌డిఎస్ఎస్ కింద ప్రీ-క్వాలిఫికేషన్ క్రైటీరియా మరియు సబ్సిడీ, ఎనర్జీ అకౌంటింగ్ వంటి ఇతర కీలక అంశాలకు సంబంధించి డిస్కమ్‌ల పనితీరును కూడా మంత్రి సమీక్షించారు. పథకం అమలును వేగవంతం చేయాలని రాష్ట్రాలకు సూచించారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత కనుగొనబడిన అధిక లోడ్‌కు ఏ వినియోగదారుపైనా జరిమానా విధించబడదని మరియు దశలవారీగా గత బకాయిలు (ఏవైనా ఉంటే) రికవరీ చేయడంతో పాటు వాస్తవ లోడ్ ప్రాతిపదికన బిల్లింగ్ చేయవచ్చని రాష్ట్రాలకు సూచించబడింది.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యం లభ్యత పరంగా వనరులు సమృద్ధిగా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ప్రణాళికాబద్ధమైన నిర్వహణ చేపట్టాలని కూడా ఆయన సూచించారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిలో పెట్టుబడులు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు విద్యుత్ రంగంలో సాధ్యత ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లోని సరిహద్దు గ్రామమైన కిబితూలో 'వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:కేంద్ర హోం,సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు అరుణాచల్ ప్రదేశ్ లోని సరిహద్దు గ్రామమైన కిబితూలో 'వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం'ను ప్రారంభించారు. అరుణాచల్ ప్రభుత్వానికి చెందిన 9 మైక్రో హైడల్ ప్రాజెక్టులను, రూ.120 కోట్ల విలువైన 14 ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అమిత్ షా ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పెమా ఖండూ, కేంద్ర హోం కార్యదర్శి, ఐటిబిపి డైరెక్టర్ జనరల్ తో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సరిహద్దు గ్రామాల పట్ల ప్రజల దృక్పథాన్ని మార్చారని, ఇప్పుడు సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించే ప్రజలు దీనిని చివరి గ్రామంగా కాకుండా భారతదేశంలోని మొదటి గ్రామంగా తెలుసుకున్నారని శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో అన్నారు.

సరిహద్దు ప్రాంతాలకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యంఇస్తున్నారని, సరిహద్దు భద్రత అంటే దేశ భద్రత అని, అందుకే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సరిహద్దు మౌలిక సదుపాయాలను పెంచేందుకు నిర్విరామంగా కృషి చేస్తోందని అన్నారు.

1962 యుద్ధంలో అప్పటి కుమాన్ రెజిమెంట్ అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిందని శ్రీ అమిత్ షా అన్నారు.

ఐటీబీపీ, ఆర్మీ జవాన్ల ధైర్యసాహసాలు, త్యాగాల వల్లే నేడు దేశం మొత్తం ప్రశాంతంగా నిద్రపోతోందని, వారి కారణంగానే మన సరిహద్దుల వైపు ఎవరూ కన్నెత్తి కూడా చూడలేరని అన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ 13 వేల అడుగుల ఎత్తులో దేశానికి సేవలందిస్తున్న జవాన్ల త్యాగం, ధైర్యసాహసాలు, ఉత్సాహం, దేశభక్తి ప్రశంసనీయమని అన్నారు.

అరుణాచల్ వాసులందరూ జైహింద్ అంటూ ఒకరినొకరు పలకరించుకుంటున్నారని, ఈ సెంటిమెంట్ అరుణాచల్ ను భారత్ లో ఉంచిందని శ్రీ అమిత్ షా అన్నారు. పదేళ్ల క్రితం సరిహద్దు గ్రామాల నుంచి వలసలు జరిగాయని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ ఈ గ్రామాలకు అభివృద్ధి తీసుకువచ్చారన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్ర భుత్వం చేపట్టిన వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ , సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్ర దేశ్ , కేంద్ర పాలిత ప్రాంతమైన లడాక్ లోని ఉత్తర సరిహద్దు పొడవునా ఉన్న 19 జిల్లాల్లోని 46 బ్లాక్ లలో సమగ్ర అభివృద్ధి కోసం 2967 గ్రామాలను గుర్తించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మొదటి దశలో 46 బ్లాకుల్లోని 662 గ్రామాల్లో సుమారు 1.42 లక్షల జనాభాను కవర్ చేయనున్నారు. ఈ పథకం కింద 2022 నుంచి 2026 వరకు రూ.4800 కోట్లు ఖర్చు చేస్తామని, మొదటి దశలో 11 జిల్లాలు, 28 బ్లాకులు, 1451 గ్రామాలను చేర్చామన్నారు. ఈ కార్యక్రమం కింద గ్రామాల అభివృద్ధి పనులు 3 స్థాయిల్లో జరుగుతాయన్నారు. వైబ్రెంట్ విలేజ్ కింద గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరి సౌకర్యాలను భారత ప్రభుత్వం చూసుకుంటుందని, వివిధ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేస్తుందని తెలిపారు. కనీస సౌకర్యాలు లేని సరిహద్దు గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఉండదన్నారు. ఆర్థిక సమ్మిళితాన్ని ప్రోత్సహించే పని చేస్తామని, ఆర్థిక అవకాశాలను కూడా కల్పిస్తామని శ్రీ షా తెలిపారు. పర్యాటకం, స్థానిక సంస్కృతి, భాషను పరిరక్షిస్తూ ఈ గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. సరిహద్దు గ్రామాల నుంచి వలసలను అడ్డుకోవడం ఈ కార్యక్రమం రెండో లక్ష్యమని, ఇందుకోసం అక్కడే ఉపాధి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. వలసల ప్రభావిత గ్రామాల్లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి 5 సంవత్సరాల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. సరిహద్దు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ఈ కార్యక్రమం మూడో లక్ష్యమని శ్రీ షా తెలిపారు. మూడు దశల్లో అమలు జరిగే వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా, మొత్తం ఉత్తర సరిహద్దులోని అన్ని గ్రామాల నుండి వలసలను నిరోధించడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం , నగరాలకు సమానంగా అన్ని సౌకర్యాలను కల్పించడం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ను మిషన్ మోడ్ లో నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిల్లో పరిపాలనలో పంచాయతీ, గ్రామసభల భాగస్వామ్యం, బాధ్యత ఉండేలా చూస్తామని, 100 శాతం అమలుకు అన్ని పథకాలను సమగ్రంగా, సమన్వయంతో రూపొందించామని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, అరుణాచల్ ప్ర దేశ్ ముఖ్య మంత్రి శ్రీ పెమా ఖండూ కు అలాంటి గ్రామాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని, తద్వారా 'వైబ్రెంట్ విలేజెస్'లో నివసిస్తున్న ప్రజలందరూ ఈ గ్రామాల్లో నివసిస్తున్నందుకు గర్వపడతారని, వారు అన్ని సౌకర్యాలు పొందుతారని ఆయన అన్నారు.

సుమారు రూ.30 కోట్ల వ్యయంతో 725 కిలోవాట్ల సామర్థ్యంతో తొమ్మిది మైక్రో హైడల్ ప్రాజెక్టులను ఈ రోజు ఇక్కడ ప్రారంభించామని, ఈ ప్రాజెక్టులు దాదాపు పూర్తయ్యాయని శ్రీ అమిత్ షా చెప్పారు. క్లిష్టమైన భౌగోళిక ప్రదేశం అయిన అరుణాచల్ వంటి రాష్ట్రంలోని గ్రామాలకు ఈ పథకాలు విద్యుత్ సరఫరాను నిర్ధారిస్తాయని ఆయన అన్నారు. దీనితో పాటు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సరిహద్దులో మోహరించిన మన 'హిమ్వీర్' భారత ఆర్మీ జవాన్లకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి కట్టుబడిందని చెప్పారు. ఈ రోజు రూ.120 కోట్ల వ్యయంతో ఐటీబీపీకి చెందిన 14 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభించినట్లు శ్రీ షా తెలిపారు. చిన్న రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ లో 6,600 స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జిలు) ఏర్పడ్డాయని, ఈ స్వయం సహాయక సంఘాల ద్వారా 53,000 మందికి పైగా మహిళలు ఉపాధి పొందుతున్నారని, ఇది మహిళా సాధికారతకు అద్భుతమైన ఉదాహరణ అని ఆయన అన్నారు.

2014కు ముందు మొత్తం ఈశాన్య ప్రాంతం అనేక సమస్యలతో నిండిన ప్రాంతంగా ఉండేదని, కానీ గత తొమ్మిదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ 'లుక్ ఈస్ట్ 'విధానం కారణంగా నేడు ఈశాన్య ప్రాంతం దేశాభివృద్ధికి దోహదపడే ప్రాంతంగా గుర్తింపు పొందిందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి తెలిపారు.

ఒకప్పుడు ఢిల్లీలో కూర్చున్న నేతల తప్పుడు వైఖరి కారణంగా ఈ ప్రాంతం వివాదాస్పదంగా, అల్లకల్లోలంగా ఉండేదని, శాంతి, అభివృద్ధి, కనెక్టివిటీ కొరవడిందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో వివాదాలు, తిరుగుబాటులు అంతమవుతున్నాయని, అభివృద్ధి, శాంతి తో కూడిన కొత్త శకం ప్రారంభమైందని శ్రీ షా అన్నారు. ఈశాన్యంలో అద్భుతమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, వివాదాలను పరిష్కరించడం ద్వారా శాంతిని నెలకొల్పడం, తిరుగుబాటు గ్రూపులతో అనేక ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్ల 2014తో పోలిస్తే 2022లో హింస 67 శాతం తగ్గిందని, భద్రతా దళాల మరణాలు 60 శాతం తగ్గాయని, పౌర మరణాలు 83 శాతం తగ్గాయని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బి ఆర్ యు, ఎన్ ఎల్ ఎఫ్ టి, బోడో, కర్బీ-అంగ్లాంగ్ ఒప్పందాల పై సంతకం చేసి అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదాలను పరిష్కరించిందని శ్రీ షా తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో 70 శాతం నుంచి ఎ ఎఫ్ ఎస్ పి ఎ ను ప్రభుత్వం తొలగించిందని, మొత్తం ఈశాన్య రాష్ట్రాల నుంచి దాన్ని తొలగించే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన అన్నారు. ఆయుధాలతో తిరిగే యువత ఇప్పుడు ప్రధాన స్రవంతిలో చేరి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధికి దోహద పడుతున్నారని ఆయన అన్నారు.

భారతదేశం అందరితో శాంతిని కోరుకుంటోందని, మన దేశంలోని ఒక్క అంగుళం భూమిని కూడా ఎవరూ ఆక్రమించలేరని, మన సైన్యం , సరిహద్దుల విషయంలో రాజీ పడకూడదనేది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ విధానమని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సరిహద్దుల భద్రత ను దేశ భద్రతగా భావిస్తుంద ని, అందుచేత సరిహద్దులో మౌలిక స దుపాయాల అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని శ్రీ అమిత్ షా అన్నారు. 2014 నుంచి 2023 వరకు 547 కిలోమీటర్ల సరిహద్దు ఫెన్సింగ్ పూర్తయిందని, 1100 కిలోమీటర్లకు పైగా సరిహద్దు రహదారులు నిర్మించామని, 1057 కిలోమీటర్ల ఫ్లడ్ లైటింగ్ చేశామని, 468 బోర్డర్ అబ్జర్వేషన్ పోస్టులు (బీఓపీ) ఏర్పాటు చేశామని తెలిపారు. 12 సార్లు అధికారం లో ఉన్న ప్రతిపక్ష పార్టీ చేయలేని సరిహద్దు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కేవలం రెండు పర్యాయాల అధికార సమయం లోనే చేశారని, ఇది సరిహద్దు భద్రత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఇందుకోసం ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది.

అరుణాచల్ ప్రదేశ్ అభివృద్ధి కోసం అంతర్జాతీయ సరిహద్దుకు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను ఆల్ వెదర్ రోడ్స్ తో అనుసంధానించామని, 1859 కిలోమీటర్ల పొడవైన అరుణాచల్ ఫ్రాంటియర్ హైవే నిర్మాణం ప్రారంభమైందని, గత కొన్నేళ్లలో సరిహద్దు ప్రాంతాల్లో 2500 కిలోమీటర్ల రహదారులను నిర్మించడం ద్వారా 252 ఆవాసాలను అనుసంధానించామని కేంద్ర హోం మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అరుణాచల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రూ.44,000 కోట్లు ఇచ్చిందన్నారు. డిజిటల్ కనెక్టివిటీ రంగంలో కూడా 684 గ్రామాలకు 4జీ కనెక్టివిటీ వచ్చిందని, 1327 సరిహద్దు గ్రామాలకు విద్యుదీకరణ చేశామని తెలిపారు. ప్రధాన మంత్రి

శ్రీ నరేంద్ర మోదీకి, ఆయన నాయకత్వం లోని ప్రభుత్వానికి అతి పెద్దప్రాధాన్యతా అంశం సరిహద్దు ప్రాంతాలే అని శ్రీ షా అన్నారు. ప్రధాన మంత్రిశ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోప్రభుత్వం అనుసరిస్తున్న ప్రేమానుబంధాల విధానం దూరాలను తగ్గించిందని శ్రీ అమిత్ షా అన్నారు.

# కోవిడ్ -19 ను ఎదుర్కోవడానికి రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: కోవిడ్ -19 ను ఎదుర్కోవడానికి రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో కల్పించిన మౌలిక సదుపాయాలు, సన్నద్ధతను కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈరోజు సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ డ్రిల్‌ను డాక్టర్ మాండవీయ సమీక్షించారు.

రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమాలు, ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాలు, సిబ్బందితో జరిపిన చర్చల వివరాలను డాక్టర్ మాండవీయ ట్వీట్ చేశారు.

దేశంలో కోవిడ్-19 తాజా పరిస్థితిని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులతో డాక్టర్ మాండవీయ సమీక్షించారు. కోవిడ్-19 నివారణ, వ్యాప్తిని అరికట్టడానికి రాష్ట్రాలు ఏమేరకు సన్నద్ధంగా ఉన్నాయన్న అంశాన్ని డాక్టర్ మాండవీయ మంత్రులతో మాట్లాడారు. భవిష్యత్తులో కోవిడ్-19 వ్యాప్తి చెందితే పరిస్థితిని ఎదుర్కోవడానికి అమలు చేయాల్సిన చర్యలపై దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు ఈరోజు మాక్ డ్రిల్‌లను నిర్వహించాయి. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య మంత్రులు నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు.

రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిని సందర్శించిన డాక్టర్ మాండవీయ విభాగాధిపతులు సిబ్బందితో చర్చలు జరిపారు. డాక్టర్లు, నర్సులు, సెక్యూరిటీ, శానిటేషన్ సర్వీసెస్ అధిపతులతో కాసేపు గడిపి వారి ఫలవంతమైన సూచనలను విన్నారు. చికిత్స,, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ కోసం చర్యలు, ఆసుపత్రి నిర్వహణ, పారిశుధ్య ప్రక్రియలు, రోగి-కేంద్రీకృత నిబంధనలపై సిబ్బంది పలు సూచనలు అందించారు.

దేశవ్యాప్తంగా నిర్వహించిన మాక్ డ్రిల్‌కు విశేష స్పందన లభించింది. రాష్ట్రాల మంత్రులు, సీనియర్ అధికారులు ఆస్పత్రులు, సౌకర్యాల సన్నాహాలు మరియు సామర్థ్యాలను సమీక్షించారు.

కోవిడ్ 19ను ఎదుర్కోవడానికి కోసం రాష్ట్రాలు అప్రమత్తంగా , పూర్తి సన్నద్ధతతో ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. ఎటువంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మాండవీయ సూచించారు. కోవిడ్ అనుకూల ప్రవటానను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి మంత్రి సూచించారు. ఎఐఎ/ఎంఈవీ కేసుల సరళిని పర్యవేక్షించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందడానికి అంవకాశం ఉన్న హాట్‌స్పాట్‌లను గుర్తించాలని రాష్ట్రాలకు డాక్టర్ మాండవీయ ఆదేశాలు జారీచేశారు.కోవిడ్ -19, ఇన్ఫ్లుఎంజా నిర్ధారణ కోసం పరీక్షల కోసం తగిన నమూనాలను పంపాలని డాక్టర్ మాండవీయ రాష్ట్రాలను కోరారు .పాజిటివ్ గా గుర్తించిన నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌ను ఎక్కువ చేయాలన్నారు.

కార్యక్రమంలో ఆర్ఎంఎల్ హాస్పిటల్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజయ్ శుక్లా, శానిటేషన్‌తోపాటు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# “హోమియో పరివార్ - సర్వజన్ స్వాస్థ్య, ఒక ఆరోగ్యం, ఒక కుటుంబం” అనే ఇతివృత్తంతో ప్రపంచ హోమియోపతి దినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:ఈ రోజు న్యూఢిల్లీలో ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి ఒక రోజు శాస్త్రీయ సదస్సు నిర్వహించింది. “హోమియో పరివార్ ? సర్వజన్ స్వాస్థ్య, ఒక ఆరోగ్యం, ఒక కుటుంబం” అనే ఇతివృత్తంతో ఈ సమావేశం జరిగింది. మొత్తం కుటుంబం యొక్క ఆరోగ్యం, శ్రేయస్సు కోసం సాక్ష్యం-ఆధారిత హోమియోపతి చికిత్సను ప్రోత్సహించడం, హోమియోపతి వైద్యుల సామర్థ్యాన్ని పెంపొందించడం, హోమియోపతిని మొదటి వరుస చికిత్సగా అందించడంతో పాటు, గృహాలలో హోమియోపతిని ఎంపిక చేసే చికిత్సగా ప్రోత్సహించడం” అనే అంశాలను ఈ సదస్సు లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ప్రసంగిస్తూ, “మన ఆరోగ్య సంరక్షణకు సమగ్రమైన, సమీకృత విధానం అవసరం. భారతీయ కుటుంబాల్లో ఆచరించే సమగ్ర ఆరోగ్యం పట్ల కొత్త చొరవకు ఈ సదస్సు నాంది పలుకుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ సదస్సు ఇతివృత్తం - హోమియో పరివార్, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ యొక్క ముఖ్య లక్షణం అయిన వైద్య బహుత్వానికి అనుగుణంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను. హోమియోపతి వైద్య విధానం ప్రకృతికి అనుసంధానమై ఉంది. ఇది రెండవ అతిపెద్ద, వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న వైద్య వ్యవస్థగా నిలిచింది.'' అని పేర్కొన్నారు.

కోవిడ్-19ని ఎదుర్కోవడంలో హోమియోపతి పాత్రను ఉపరాష్ట్రపతి మరింతగా ఉదాహరిస్తూ, “మహమ్మారిని ఎదుర్కోవడంలో హోమియోపతి ముఖ్యమైన పాత్ర పోషించింది. భారతదేశం 'ఫార్మసీ-ఆఫ్-ది-వరల్డ్'గా పేరు తెచ్చుకుంది. ఆ గొప్పదనం భారతదేశ నాణ్యత హామీ నిబద్ధతకు దక్కుతుంది.” అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ఆయుష్ ఔషధాల వ్యవస్థను ప్రోత్సహించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా వివరించారు. అదేవిధంగా, వాటిని మరింత సాక్ష్యాల ఆధారంగా, ప్రభావవంతంగా చేయడానికి వైద్య వ్యవస్థల్లో పరిశోధన, అభివృద్ధిని కూడా మంత్రిత్వ శాఖ ప్రోత్సహించిందని ఆయన చెప్పారు. హోమియోపతిలో నాణ్యమైన పరిశోధనకు మద్దతుగా, ఆయుష్ మంత్రిత్వ శాఖ తన బడ్జెట్ కేటాయింపులు పెంచింది. ప్రజారోగ్యం, అంటువ్యాధులు, ఔట్ పేషెంట్ల ఆధారిత పరిశోధన లేదా ఆసుపత్రి ఆధారిత సంరక్షణ పరిశోధనల్లో సి.సి.ఆర్.హెచ్. చేసిన కృషికి ఆయన సంతృప్తిని వ్యక్తం చేసింది. క్లినికల్ ప్రాక్టీస్, బోధన లేదా పరిశోధన ద్వారా హోమియోపతిని ప్రోత్సహించి, పెంపొందించడానికి కృషి కొనసాగించాలని హోమియోపతి సమాజానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయుష్, డబ్ల్యు.సి.డి. శాఖల సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ మాట్లాడుతూ, ''నివారణ సంరక్షణతో పాటు అనారోగ్యాల ప్రారంభంలో రోగ నిర్ధారణ, చికిత్స ప్రాముఖ్యతను మనం గ్రహించాలి. సంవత్సరాలుగా సి.సి.ఆర్.హెచ్. కార్యకలాపాలు, విజయాలు వివిధ ప్రజా ప్రచార కార్యకలాపాల ద్వారా దేశ నిర్మాణానికి దోహదపడ్డాయి.” అని చెప్పారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా నిర్వహణలో శ్రీ సర్బానంద సోనోవాల్, డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ అధ్యక్షతన 'హోమియోపతి అభివృద్ధిలో విధాన అంశాలు' అనే విషయంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయుష్ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ అజిత్ ఎం. శరణ్; ఆయుష్ మంత్రిత్వ శాఖ, జాయింట్ సెక్రటరీ, శ్రీ రాహుల్ శర్మ; ఆయుష్ మంత్రిత్వ శాఖ. సలహాదారు (హోమియోపతి), డాక్టర్ సంగీత దుగ్గల్ ప్రసంగించారు. “హోమియోపతి పరిశోధన, విద్య, అభ్యాసాన్ని వ్యూహరచన చేయడం”, “ప్రజారోగ్యంలో హోమియోపతి”, “ఫార్మకో-విజిలెన్స్” వంటి అంశాలపై కూడా వారు ప్రసంగించారు.

కోవిడ్-19 చికిత్సలో “ఆర్సెనికమ్ ఆల్బమ్'' యొక్క రోగనిరోధక ప్రతిస్పందనలపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడం కోసం కేరళ ప్రభుత్వ హోమియోపతి విభాగంతో సి.సి.ఆర్.హెచ్., ఒక ఒప్పందం చేసుకుంది. హోమియోపతి వైద్య విద్యా రంగానికి పెద్దపీట వేయడంతో పాటు విద్యను పరిశోధనతో అనుసంధానించడానికి తగిన ప్రోత్సాహాన్ని అందించడం కోసం, సి.సి.ఆర్.హెచ్. 70 రాష్ట్ర / జాతీయ హోమియోపతి వైద్య కళాశాలలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. అనంతరం, హోమియోపతి (ఎన్.టి.ఎన్.హెచ్) లో 134 సి.సి.ఆర్.హెచ్. స్వల్పకాలిక స్టూడెంట్‌షిప్‌లతో పాటు 07 ఎం.డి. స్కాలర్‌షిప్ విజేతలను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 9 సి.సి.ఆర్.హెచ్. ప్రచురణలను భారత ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. రెండు డాక్యుమెంటరీలు, ఒక వెబ్ పోర్టల్ 'సి.సి.ఆర్.హెచ్. ఈ-లైబ్రరీ కన్సార్టియం' కూడా విడుదలయ్యాయి. హోమియోపతి అభివృద్ధిలో విధానపరమైన అంశాలు, హోమియోపతి అభివృద్ధికి వ్యూహాత్మక ముసాయిదా, హోమియోపతిలో పరిశోధన ఆధారాలు, హోమియోపతి ప్రాక్టీస్ లో నైపుణ్యం, అనుభవం అనే అంశాలపై ఈ శాస్త్రీయ సదస్సులో విడివిడిగా చర్చలు జరిగాయి.

# తెలుగు, సంస్కృత అకాడమీ పేరుతో వెబ్ సైట్స్.. లక్ష్మి పార్వతి



తిరుపతి, ఏప్రిల్ 11:తెలుగు, సంస్కృత అకాడమీ పేరుతో వెబ్ సైట్స్ అందుబాటులోకి తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి తెలిపారు. మంగళవారం స్థానిక తుమ్మలగుంటలోని ఎస్.వి గోశాల ఆవరణంలో ఉన్న తెలుగు, సంస్కృత అకాడమీ ప్రాంతీయ కేంద్రంలో తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మి పార్వతి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ? తెలుగు అకాడమీ స్థాపించిన తర్వాత పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం జనరల్ స్టడీస్, సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను ముద్రించడం జరిగిందని, వీటితో పాటు ఏపీ, ఇండియన్ ఎకానమీ పుస్తకాలు కూడా త్వరలో ముద్రించడం జరుగుతుందని తెలిపారు. బీఈడీ సెమ్-1, సెమ్-3 కి సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారితో ఒప్పందం కుదుర్చుకొని త్వరలో డిగ్రీ పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలుగు మాతృ భాష కాని వారు, తెలుగు రాని వారి కోసం లెర్న్ తెలుగు పుస్తకాలు ఆడియో, వీడియో సి.డి.లు రూపొందించే దిశగా అకాడమీ కృషి చేస్తుందన్నారు.

తెలుగు అకాడమీ రూపొందించిన ప్రచురణలు ఈ-కామర్స్ పోర్టల్ ద్వారా హోల్ సేల్, రిటైల్ సేల్ లో నిర్వహించడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ముద్రించిన పుస్తకాలన్నింటినీ తిరుపతి, అనంతపురం, విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం, ప్రాంతీయ కేంద్రాల ద్వారా అమ్మడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం మాతృభాషా దినోత్సవం, ఉగాదిలను పురస్కరించుకుని తెలుగు భాష కోసం కృషిచేసిన మహనీయులకు పురస్కారాలు అందించడం జరుగుతుందని, సంస్కృత అకాడమీ ద్వారా ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి ఒక సంస్కృత కవికి సంబంధించిన జన్మదినం, రచనలకు సంబంధించిన విషయాలపై ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కొంత మంది సైబర్ నేరస్తులు తెలుగు, సాంస్కృతిక అకాడమీ పేరు మీద నకిలీ వెబ్ సైట్ ను తయారు చేసి నిరుద్యోగులకు అవకాశాలు, అకాడమీ పోస్టులు పడుతున్నాయని ధరఖాస్తు చేసుకోమని వస్తున్న వార్తలు అవాస్తవమని తెలిపారు. ఈ వార్తల పై విజయవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. తెలుగు భాషను ప్రతి ఒకరికీ చేరువ చేయాలనే ఉద్దేశంతో తెలుగు మాండలికం పుస్తకంను ప్రతి జిల్లాలో ముద్రించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృత అకాడమీ రీసెర్చ్ అసిస్టెంట్ ఎస్.టి. ఎ. రాజ్యలక్ష్మి, రవిప్రసాద్, అకాడమీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13న రోజ్ గార్ మేళా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 ఏప్రిల్ 13వ తేదీ న ఉదయం పూట 10:30 గంటల వేళ కు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా సుమారు 71,000 మంది కొత్తగా నియామకం జరిగిన వారికి నియామక పత్రాల ను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంలో ప్రధాన మంత్రి నూతనం గా నియామకం అయినటువంటి వారి ని ఉద్దేశించి ప్రసంగిస్తారు కూడాను.

ఈ రోజ్ గార్ మేళా అనేది ఉపాధి కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలన్న ప్రధాన మంత్రి వచన బద్ధత ను నెరవేర్చే దిశ లో ఒక అడుగు గా ఉంది. బ్రతుకుదెరువు మార్గాల ను సృష్టించడం లో ఒక ఉత్ప్రేరకం వలె రోజ్ గార్ మేళా పని చేస్తుందని, యువతీయువకుల కు వారి సశక్తీకరణ తో పాటు వారు దేశ అభివృద్ధి లో పాలుపంచుకోవడానికి సార్థక అవకాశాల ను కూడా ప్రసాదించగలదన్న అంచనాలు ఉన్నాయి.

దేశవ్యాప్తం గా ఎంపిక చేసినటువంటి కొత్త ఉద్యోగుల ను భారత ప్రభుత్వం లో వేరు వేరు హోదాల లో/ఉద్యోగాల లో చేరనున్నారు. వారి ని ట్రైన్ మేనేజర్, స్టేశన్ మాస్టర్, సీనియర్ కమర్శియల్ కమ్ టికెట్ క్లర్క్, ఇన్స్ పెక్టర్, సబ్ ఇన్స్ పెక్టర్ న్, కానిస్టేబుల్, స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్, ఇన్ కమ్ టాక్స్ ఇన్స్ పెక్టర్, టాక్స్ అసిస్టెంట్, సీనియర్ డ్రాఫ్ట్స్ మన్, జెఇ/సూపర్ వైజర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచర్, లైబ్రేరియన్, నర్స్, ప్రొబేశనరీ ఆఫీసర్స్, పిఎ, ఎమ్ టిఎస్ వంటి ఇతర విధుల ను నిర్వహించడం కోసం చేర్చుకోవడమైంది.

కొత్త గా ఉద్యోగం లోకి చేర్చుకొన్న వ్యక్తుల కు కర్మయోగి ప్రారంభ్ మాధ్యం ద్వారా వారంతట వారే శిక్షణ ను పొందే అవకాశం దక్కనుంది. కర్మయోగి ప్రారంభ్ ఒక ఆన్ లైన్ ఓరియంటేశన్ కోర్సు, ప్రభుత్వం లో వివిధ విభాగాల లో కొత్త గా నియమితులు అయిన వారందరి కోసం ఉద్దేశించిందే ఈ కర్మయోగి ప్రారంభ్ కోర్సు.

# సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహా నేత జ్యోతిబాపూలే

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్



ఖమ్మం ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఖమ్మం లోని శ్రీ శ్రీ సర్కిల్ లో గల మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వోడే పల్లి కృష్ణమాచారి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ వివక్ష ,అణిచివేత, అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపనతో పాటుగా ఆనాడు ఉన్నటువంటి మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుడాలి అని అనాడు మాత్రమే దేశ పురోగతి చెందుతుందని భావించి తన ఇంటి నుండే మార్పు తెచ్చినటువంటి మహనీయుడు జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు. జ్యోతిబా పూలే జయంతిలో భాగంగా గౌరవ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారథి రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరారావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సుడా కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, ఖమ్మం సీపీ విష్ణు వారియర్, ఆర్ జె సి కృష్ణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్వేత,బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని జ్యోతి లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారితో పాటుగా వివిధ సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొని ఆ మహనీయుడికి నివాళులర్పించారు.

# వాణిజ్య, క్యాప్టివ్ బొగ్గు గనుల కేటాయింపు దారులతో ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించనున్న బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:ఇంధన అవసరాలను నెరవేర్చడంలో భారత్‌కు తోడ్పడాలన్న తన నిబద్ధతలో భాగంగా బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి దార్శనికత అయిన ఆత్మనిర్భర్ భారత్‌ను చురుకుగా అనుసరిస్తోంది. బొగ్గు మంత్రిత్వశాఖ సిఎం(ఎస్‌పి) చట్టం, 2015- ఎంఎండిఆర్ చట్టం 1957 కింద తొలి విడతలో 38 బొగ్గు గనులతో 18 జూన్ 2020న వాణిజ్య వేలాన్ని ప్రారంభించింది. నేటివరకు ఆరు విడతల వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని పూర్తి చేయగా, ఏడాదికి 220.52 మిలియన్ టన్నుల (ఎంటిపిఎ) సంచిత పిఆర్‌సి కలిగి, మొత్తం అత్యధిక రేటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని రూ. 33,231 కోట్ల ఆదాయాన్ని వార్షికంగా ఉత్పత్తి చేయగల 87 బొగ్గు గనులను విజయవంతంగా వేలం వేయడం జరిగింది. ఆర్థిక సంవత్సరం 2022-23కు క్యాప్టివ్ ఉ వాణిజ్య బొగ్గు గనుల నుంచి 115.77 ఎంటిల బొగ్గు ఉత్పత్తిని బొగ్గు మంత్రిత్వ శాఖ సాధించింది. అంతేకాక, భారత దేశ ఇంధన అవసరాలను నిర్ధారించి, హామీ ఇచ్చేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ 12 ఏప్రిల్ 2023న న్యూఢిల్లీలో క్యాప్టివ్ ఉ వాణిజ్య బొగ్గు బ్లాకుల కేటాయింపుదారులతో ముఖాముఖి చర్చను నిర్వహించనుంది.

బొగ్గు రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ అమలు చేసిన ముఖ్యమైన సంస్కరణలను సెషన్ లో పట్టి చూపడమే కాక, దేశీయ బొగ్గు ఉత్పత్తిని విస్తరించేందుకు, దిగుమతి చేసుకున్న బొగ్గు అవసరాన్ని తగ్గించడం, దేశంలో వ్యాపారం చేయడాన్ని సులభతరం చేయానకి సంబంధిత అందరు వాటాదారుల సూచనలను, అభిప్రాయాలను కోరనుంది.

ఆర్థిక సంవత్సరం 2022-23కి వాస్తవ బొగ్గు ఉత్పత్తితో పాటుగా 2023-24కు ఉత్పత్తి లక్ష్యాలను బొగ్గు మంత్రిత్వ శాఖ సమీక్షిస్తుంది.

ఈ కార్యక్రమానికి బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా అధ్యక్షత వహిస్తుండగా, అదనపు కార్యదర్శి ఉ నామినేటెడ్ అథారిటీ శ్రీ ఎం. నాగరాజు కూడా ఇందులో పాల్గొననున్నారు.

# 3 నెలల సుదీర్ఘ ప్రచారంలో పిఎంజెజెబివై & పిఎంఎస్‌బివై కింద నమోదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై) వంటి సూక్ష్మమ బీమా పథకాల కవరేజీని గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రోత్సహించి, పెంచేందుకు తీవ్రమైన మూడు నెలల ప్రచారంలోని ముఖ్యాంశాల గురించి రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రధాన కార్యదర్శులు/ సీనియర్ అధికారులను సున్నితపరిచి, ప్రభావితం చేసేందుకు సోమవారం జరిగిన విసి సమావేశానికి ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్) కార్యదర్శి డాక్టర్ వివేక్ జోషి అధ్యక్షత వహించారు. మూడు నెలల పాటు01.04.2023 నుంచి 30.06.2023 వరకు సాగనున్న ఈ ప్రచారం దేశంలోని అన్ని జిల్లాల్లోను సాగుతుంది.

రాష్ట్రాలలో జనాభా పరిధి, పరిణామం కారణంగా సూక్ష్మ బీమా పథకాల కింద నమోదులను పెంచవలసిందిగా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను ఈ సమావేశం సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రస్తుతం, పిఎంజెజెబివై కింద జరిగిన క్రియాశీలక నమోదులు 8.3 కోట్లు కాగా పిఎంఎస్‌బివై కింద 23.9 కోట్లు జరిగాయి. ఈ పథకాల కింద రూ. 15,500 కోట్ల క్లెయిములను చెల్లించారు.

ఈ ప్రచారం ప్రభావవంతంగా అమలు చేసేందుకు, పర్యవేక్షించుందుకు చురుకైన పాత్ర పోషించడం ద్వారా మద్దతును అందించాలని అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను డాక్టర్ జోషి కోరారు.

పరిమితిని పెంచే దిశలో ఒక అడుగుగా, సంతృప్త స్థాయి ప్రచారం అర్హులైన గరిష్ట లబ్ధిదారులకు చేరేలా చూసేందుకు డిఎఫ్ఎస్ కార్యదర్శి 13 ఏప్రిల్ 2023 న ప్రభుత్వ రంగ బ్యాంకు అధిపతులతో సమావేశాన్ని నిర్వహిస్తారు.

పిఎంజెజెబివై - పిఎంఎస్‌బివై గురించి

సామాజిక భద్రత కవర్‌లో భాగంగా ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు సహా సమాజంలోని పౌరులందరికీ జీవిత, ప్రమాద బీమాను అందించడం లక్ష్యంగా పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై పని చేస్తున్నాయి. ఏ కారణాలతో మరణం సంభవించినా రూ. 2 లక్షల బీమాను పిఎంజెజెబివై అందిస్తుండగా, పిఎంఎస్‌బివై ప్రమాదంలో మరణించిన వారికి లేదా పూర్తి శాశ్వత వైకల్యం పొందినవారికి రూ. 2 బీమాను, పాక్షిక లేదా శాశ్వత వైకల్యాన్ని పొందిన వారికి రూ. 1 లక్ష బీమాను అందిస్తుంది. అటువంటి ఘటనలు జరిగినప్పుడు ఈ పథకాల చందాదారులకు / లేదా వారి కుటుంబాలకు అవసరమైన ఆర్థిక మద్దతును ఈ రెండు పథకాలు అందిస్తాయి.

# ఘనంగా మహాత్మాజ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు



ఖమ్మం,ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): మహాత్మాజ్యోతిబాపూలే197వజయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.శ్రీశ్రీ సర్కిల్ వద్ద గల మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహానికి ఎంపీలు వద్దిరాజు రవి చంద్ర, బండి పార్థసారథి రెడ్డి, నామా నాగేశ్వరరావు, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్,డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషణం,నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత,జిల్లా రైతు బంధు సమితి చైర్మన్ నల్లమల్ల వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్,జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి,అధికారులు,ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు అన్నారు.అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్ నమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు పాల్గొన్నారు.జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. సామాజిక విప్లవకారుడని, ఆయన దేనికోసం కృషి చేశారో,ఆ కృషిని ముందుకు తీసుకెళ్లడానికి కార్యోన్ముఖులు కావాలన్నారు. సమకాలీన పరిస్థితుల కనుగుణంగా జరుగుతున్న దానికి, వారు చేసిన దానికి పోల్చుకోవాలన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను జరుపుతుందని,వారు ఇచ్చిన స్ఫూర్తిని గుర్తుచేసుకొని పదిమందికి మంచి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిబాపూలే ఫిలాసఫీ అర్థం చేసుకుంటే,మనంఏపద్ధతిలో వెళ్ళాలో అర్థం అవుతుందన్నారు. చదువుకుంటే జ్ఞానం వస్తుందని,జ్ఞానంవస్తే జీవనంలోపురోగతి వస్తుందని,చదువు ముఖ్యమని ఆయన అన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుతోనే గొప్ప వ్యక్తి అయ్యారన్నారు.కులంశాపంకావద్దని, అణచివేతకు,సామాజికవెనకబాటుకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అనేకమంది పోరాటాలు చేశారన్నారు. వ్యక్తి,కులంకాదు ఆలోచనవిధానం గొప్పదని ఆయన తెలిపారు. అవకాశం అంది పుచ్చుకుని, ఎక్కడైతే, ఏసామాజిక వర్గంనుండి వచ్చామో వారికిన్యాయం చేయాలన్నారు.చదువుకుంటే కుటుంబం, గ్రామం, రాష్ట్రం,దేశం బాగుపడుతుం దన్నారు. కులం పట్ల అభిమానం ఉండొచ్చు కానీ దురభిమానం వుండొద్దన్నారు. అందరూ బాగుండాలని,ఇది ప్రతి ఒక్కరూగ్రహించాలని ఎమ్మెల్సీఅన్నారు.

కార్యక్రమంలోనగరమేయర్ పునుకొల్లునీరజ మాట్లాడుతూ..కులాలను తక్కువ చేయొద్దని, గొప్పగా మాట్లాడుకోవాలని అన్నారు.మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం బాగుంటాయనిఆమెతెలిపారు.ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి/ షాదిముబారక్ పథకంతో బాల్యవివాహాలుతగ్గాయన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ..అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు.అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు.ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని,మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపించజేశారని అన్నారు.మహాత్మా జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి,ఉత్సవసభా నిర్వహణ కమిటీ కన్వీనర్లు పిండిప్రోలు రామమూర్తి,మేకల సుగుణారావు,కత్తి నెహ్రూ గౌడ్,బత్తిని మధు గౌడ్,డా.కెవి.కృష్ణారావు, బొమ్మ రాజేశ్వరరావు,చిలకల వెంకట నర్సయ్య, పెరుగు వెంకటరమణ,వల్లెపు సోమరాజు, జక్కుల వెంకటరమణ,దుంపటి నగేష్,మదూరి సైదారావు, అధికారులు,కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన లేదా వికలాంగత్వం పొందిన వారికి ఆర్థిక సహాయం

మెదక్, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి):గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన లేదా వికలాంగత్వం పొందిన వారికి ఆర్థిక సహాయం అందించడంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో హిట్ అండ్ రన్ ( మోటార్ ప్రమాదాల పథకం-2022) పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 1, 2022 నుంచి మోటార్ ప్రమాదాల పథకం-2022 క్రింద జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ద్వారా నష్టపరిహారం అందించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ పథకం క్రింద చనిపోయిన కుటుంబాలకు 2 లక్షల ఆర్థిక సహాయం, గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్స నిమితం 50 వేల ఆర్థిక సహాయం అందించనుందని అన్నారు. అందులో భాగంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీలు ప్రతి మూడు మాసాలకొకసారి సమావేశమై అప్పటి వరకు జరిగిన ప్రమాదాలపై పూర్తి నివేదికలను పరిశీలించి ఆమోదం అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించవలసి ఉంటుందని, ఆ మేరకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ నేరుగా లబ్ధిదారుని ఖాతాకు డబ్బులు పంపుతుందని అన్నారు. జిల్లలో ఇప్పటి వరకు 17 ప్రమాద కేసులు నమోదు కాగా 15 కేసులపై ఎఫ్.ఐ.ఆర్., పోస్ట్ మార్టం నివేదిక తో పాటు సంబంధిత తహసీల్దార్లు ఎవరికీ క్లెయిమ్ అందించాలో వివరాలు కమిటీకి అందించారని, మిగిలిన రేండు కేసులపై త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందించాలని రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ డిఎస్పీ సైదులు, తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్.డి.ఓ. సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు

# నేటి తరం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు



మెదక్, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి):నేటి తరం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే ఆనాడు మహిళలకు చదువు ఆవశ్యకతను గుర్తించి చదువు చెప్పడంవల్లేనని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, బి.సి. అభివృద్ధి అధికారి కేశురాం, వివిధ సంఘాల నాయకులతో కలిసి ముందుగా పోలె చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే సంస్కరణల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రి పూలే కు చదువుచెప్పించి అందరు మహిళలు కూడా చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి కార్యోన్ముకులు కావడంవల్లే నేడు మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం కూడా 2014 తరువాత ఎస్సి,ఎస్టీ,బి.సి. మైనారిటీ వర్గాలకు గురుకుల పాఠశాలలు నెలకొల్పడంతో పాటు పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నదాని, ముఖ్యమంగా బాలికల కోసం వసతులు కల్పిస్తున్నది అన్నారు. అణగారిన వర్గాలకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తున్న మనవంతుగా భాగస్వామ్యం కావాలని అన్నారు. నేను 14 మంది బాలికలను దత్తత తీసుకొని ఇంజనీరింగ్ చదివిస్తూ వారికి కావలసిన వనరులు సమకూరుస్తున్నానని, ఇలా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తగు సహాయం అందిస్తే సమాజం కూడా బాగుపడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ఉన్నరుగ్మతలను, సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికి పూలే చేసిన కృషి అనన్య సామాన్యమనీ, వారి పోరాట ఫలితాలు మనమీనాడు అనుభవిస్తున్నాని అన్నారు. అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం పాటుపడిన మొదటి వ్యక్తి పూలే అని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసినారని, నేడు సమాజంలో అందరు సమానంగా జీవిస్తున్నారంటే పూలే కృషి ఫలితమే అని అన్నారు. ఎక్కడైనా కులవ్యవస్థపై సంఘటనలు జరిగితే గొంతు విప్పాలని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం అన్ని కులాల వారికి గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నదని,కాబట్టి చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదవాలని హితవు చెప్పారు. తరతరాల తలరాతను మార్చేది చదువు ఒక్కటే అని ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని , మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ సమాజంలో అందరు సమానమేనని, కులాలకు అతీతంగా అందరు ఐకమత్యంగా ఉండాలని కుల బహిష్కరణకు పాటుపడిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అని అన్నారు. విభజించి పాలించు సిద్ధాంతంతో ఆనాడు బ్రిటిష్ పాలకులు దేశంలో కులాల మధ్య మత చిచ్చు పెట్టడానికి ప్రయత్ని కుల వ్యవస్థ నిర్మూలనకు ఆనాడే బీజం వేసిన మొదటి సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. చదువుకుంటేనే సమాజంలో అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కోగలుగుతామని, కాబట్టి ప్రతి ఒక్క బాలిక చదువుకోవాలని తన ఇంటి నుండే ఉద్యమం ప్రారంభించిన మహనీయుడు పూలే అని అన్నారు. బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల, వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.అంతకుముందు స్థానిక ధ్యాన్ చంద్ చౌరస్తాలో గల జ్యోతి బా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి.యువజన సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్, బి..సి సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం, ఉపాధ్యక్షులు యాదగిరి, టి.యెన్.జి.ఓ. కార్యదర్శి రాజ్ కుమార్, మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, డిఎస్పీ సైదులు, కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు సంక్షేమం, పునరావాసంతో పాటు మరింత భరోసా కల్పించేందుకు

## రక్షణ మంత్రి అధ్యక్షతన న్యూఢిల్లీలో 31వ కేంద్రీయ సైనిక్ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:ఏప్రిల్ 11, 2023న న్యూఢిల్లీలో జరిగిన కేంద్రీయ సైనిక్ బోర్డు (కెఎస్‌బి) 31వ సమావేశానికి రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. కెఎస్‌బి అనేది మాజీ సైనికులకు సంక్షేమం మరియు పునరావాసం (ఈఎస్‌ఎం) కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల (యూటీలు) అపెక్స్ బాడీ.మాజీ సైనికుల సంక్షేమం మరియు పునరావాసాన్ని మరింతగా నిర్ధారించడానికి విధానపరమైన చర్యల ద్వారా ఈఎస్‌ఎం సోదరులను చేరుకోవడానికి గల మార్గాలు సమావేశంలో చర్చించబడ్డాయి.

కార్యక్రమంలో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యోపన్యాసం చేస్తూ మాజీ సైనికులను జాతీయ ఆస్తులుగా అభివర్ణించారు. రాష్ట్రాలు/యుటిలు వారి గొప్ప మరియు ఆచరణాత్మక అనుభవాన్ని దేశ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి కొత్త మార్గాలను రూపొందించాలని కోరారు. పలు రాష్ట్రాల్లో మాజీ సైనికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నాయని, వీటిని పూర్తిగా అనుసరించి పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

సైనికుల సంక్షేమం కోసం కేంద్రం మరియు రాష్ట్రాలు/యుటిలు ఎల్లప్పుడూ కలిసి పనిచేస్తున్నాయని రక్షణ మంత్రి ప్రశంసించారు. కెఎస్‌బి చేపడుతున్న పనులను సహకార సమాఖ్య విధానానికి ప్రకాశవంతమైన ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. "రాష్ట్రాలు లేదా రాజకీయ పార్టీల మధ్య చాలా విషయాల్లో విభేదాలు ఉన్నాయి. ఇదంతా ప్రజాస్వామ్యంలో భాగమే. కానీ, మన సైనికులు ఉ అనుభవజ్ఞుల సంక్షేమం విషయానికి వస్తే అందరూ ఒకే వేదిక మీదకు వస్తారు. మన సైనికుల విషయంలో సామాజిక, రాజకీయ ఏకాభిప్రాయం ఎప్పుడూ ఉంటుంది. సాయుధ దళాలు మొత్తం దేశాన్ని సమానంగా రక్షించినట్లే మన సైనికులు పదవీ విరమణ చేసి తిరిగి సమాజానికి తిరిగి వచ్చినప్పుడు వారు గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపాలని నిర్ధారించుకోవడం మన జాతీయ మరియు సామూహిక బాధ్యత అని ఆయన అన్నారు.

సాయుధ దళాలను యవ్వనంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో పెద్ద సంఖ్యలో సైనికులు 35-40 సంవత్సరాల వయస్సులో గౌరవప్రదంగా విడుదల చేయబడతారు. దీని ఫలితంగా ప్రస్తుతం ఉన్న 34 లక్షల మంది మాజీ సైనికులకు ప్రతి సంవత్సరం 60,000 మంది సైనికులు అదనంగా చేరుతున్నారు. ఈ క్రమంలో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈఎస్‌ఎం సోదరుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న అచంచలమైన సంకల్పాన్ని వినిపించారు. వారి శ్రేయస్సు మరియు అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ తీసుకున్న అనేక చర్యలను వివరించారు. "గత మూడేళ్లలో కెఎస్‌బి ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాల కింద సుమారు 3.16 లక్షల మంది లబ్ధిదారులకు సుమారు 800 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించబడింది. గత ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది లబ్ధిదారులకు సుమారు రూ.240 కోట్లు పంపిణీ చేశారు. అవసరమైన మేరకు బడ్జెట్‌ను ప్రభుత్వం సమకూరుస్తోంది" అని చెప్పారు.

ఇందులో భాగంగా కిర్కీలోని దివ్యాంగుల పునరావాస కేంద్రంతో పాటు మొహాలీలోని చెషైర్ హోమ్ మరియు డెహ్రాడూన్, లక్నో మరియు ఢిల్లీతో సహా దేశవ్యాప్తంగా 36 వార్ మెమోరియల్ హాస్పిటల్స్‌కు సంస్థాగత గ్రాంట్లు ఇవ్వబడ్డాయి.

ఈఎస్‌ఎం సోదరుల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం యొక్క అత్యంత ప్రాధాన్యత అని మరియు ఎక్స్-సర్వీస్‌మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ (ఈసిహెచ్‌ఎస్) సౌకర్యాలను క్రమ పద్ధతిలో సమీక్షిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రస్తుతం 30 ప్రాంతీయ కేంద్రాలు మరియు 427 పాలీక్లినిక్‌లు పనిచేస్తున్నాయి. 75 టైప్ సిడి పాలిక్లినిక్‌లకు ఇప్పటికే ఆమోదం అందించబడింది మరియు రీచ్‌ను పెంచడానికి వీడియో ప్లాట్‌ఫారమ్ సెహత్ ఓపిడి ప్రారంభించబడింది. వివిధ ప్రదేశాలలో టాటా మెమోరియల్ హాస్పిటల్స్ వంటి కొత్త నాణ్యమైన ఆసుపత్రుల ఎంప్యానెల్‌మెంట్ జరుగుతోంది. లబ్ధిదారులకు మందులు అందుబాటులో ఉండేలా మందుల కొనుగోళ్లను సులభతరం చేస్తున్నారు.

ఈఎస్‌ఎం సోదర వర్గాన్ని చేరుకోవడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన మరియు ఔట్రీచ్ కార్యక్రమాలను కూడా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ హైలైట్ చేశారు. అనుభవజ్ఞుల సంక్షేమం మరియు పునరావాసం కోసం సమిష్టి కృషిలో పౌరులు మరియు కార్పొరేట్ రంగాన్ని చేర్చడానికి ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయి. అన్ని పథకాల్లో దరఖాస్తు నుంచి పంపిణీ వరకు ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్‌గా ఉంటుందని తెలిపారు.

ప్రత్యేకించి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సరిహద్దు భద్రతను నిర్ధారించి దేశానికి అవసరమైనప్పుడు సేవలందిస్తున్నందుకు సాయుధ బలగాలను రక్షణ మంత్రి ప్రశంసించారు. లాంఛనంగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా మాతృభూమికి సేవ చేసే ఆ జ్యోతిని వెలిగించిన మాజీ సైనికులను కొనియాడారు.

ముఖ్యంగా కొవిడ్-19 మహమ్మారిపై దేశం చేస్తున్న పోరాటంలో అనుభవజ్ఞులు చేసిన విలువైన సహకారాన్ని ఆయన అనేక సందర్భాల్లో హైలైట్ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో నిరుపేదలకు మందులు, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సిలిండర్లు మరియు ఇతర సహాయ సామగ్రిని అందించడం ద్వారా మాజీ సైనికులు ప్రభుత్వ ప్రయత్నాలకు సహకరించారు.

సమావేశ ఎజెండా పాయింట్లు సాయుధ దళాల అనుభవజ్ఞుల దినోత్సవ వేడుకల పరిధిని విస్తరించే మార్గాలను కలిగి ఉన్నాయి; వాటిలో ఈఎస్‌ఎం సంఘంలో గౌరవాన్ని పెంపొందించడం; సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ కింద గ్రాంట్ల పెంపు; సాయుధ దళాల సిబ్బందికి అందించబడిన రాష్ట్ర ప్రయోజనాలు/గ్రాంట్లలో ఏకరూపత; ఆయా రాష్ట్రాల్లో ఈఎస్‌ఎం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం మరియు ఉత్తమ పనితీరు కనబరిచిన రాజ్య సైనిక్ బోర్డు కోసం అవార్డును ఏర్పాటు చేయడం వంటివి ఉన్నాయి. మాజీ సైనికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యలను పరిష్కరించడంలో సిస్టం ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్ రక్ష (స్పర్ష్) ఎంతగానో దోహదపడుతుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఆకాంక్షించారు. మాజీ సైనికులతో పాటు సేవలందిస్తున్న సిబ్బంది భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఈ సదస్సులోని చర్చల్లో వివిధ రాష్ట్రాల మంత్రులు; చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్; నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్; ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే; కార్యదర్శి (మాజీ సైనికుల సంక్షేమం) శ్రీ విజయ్ కుమార్ సింగ్; కార్యదర్శి, కెఎస్‌బి కమోడోర్ హెచ్‌పి సింగ్; రాష్ట్రాలు/యుటిల ప్రతినిధులు మరియు ఇతర సీనియర్ సివిల్ ఉ మిలిటరీ అధికారులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన వర్గపోరు

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అంబర్‌పేట్ బీఆర్ఎస్ లో వర్గపోరు తారాస్థాయికి చేరింది. అంబర్‌పేట్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సాక్షిగా బీఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణ తలెత్తింది. అంబర్‌పేట్‌లో జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో గోల్నాక కార్పొరేటర్ భర్త ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే, కార్పొరేటర్ అనుచరులు రోడ్డు మీదే కొట్టుకున్నారు. ఈ ఘటన ఇప్పుడు తీవ్ర నంచలనంగా మారింది.జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొరేటర్ భర్త శ్రీనివాస్‌గౌడ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పూలే విగ్రహానికి పూల మాల వేసే క్రమంలో గోల్నాక కార్పొరేటర్ లావణ్య ను ఎమ్మెల్యే నెట్టుకుంటూ వెళ్లారని ఆరోపించారు. అయితే గత కొద్ది కాలంగా అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కానీయకుండా కార్పొరేటర్లను ఎమ్మెల్యే దూరం పెడుతున్నారంటూ ఆరోపణలు వినిస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే తీరుపై గోల్నాక కార్పొరేటర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అలాగే ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్‌ను కలుపుకోకుండా అనుచరులతోనే ఎమ్మెల్యే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గోల్నాక చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి తిరిగి వస్తున్న క్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ భర్త శ్రీనివాస్‌కు ఘర్షణ జరిగింది. ఇరువురూ రోడ్డుపై పరస్పరం దూషించుకున్నారు. వెంటనే పోలీసులు ఇరువురికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ప్రతీ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న కార్పొరేటర్లకు, క్యాడెర్‌కు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే ఒక్కరే కార్యక్రమాలు చేస్తున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే కార్పొరేటర్‌ను నెట్టేశారంటూ కార్పొరేటర్ భర్త శ్రీనివాస్ ఆరోపించారు.

# మహాత్మా జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయం...!

## మహాత్ముని ఆదర్శాలు, ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని

## - రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్ రావు.



సంగారెడ్డి,ఏప్రిల్ 11 (నేటి నిజం ప్రతినిధి) మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారము సంగారెడ్డి పట్టణములోని రహదారులు మరియు భవనముల శాఖ కార్యాలయము వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబీ పాటిల్ ,రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డా.ఏ. శరత్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, కౌన్సిలర్ లు, జడ్.పి.టీసీలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీష్ రావు జ్యోతిబాపూలే భవనానికి కంది మండలం, కాశీపూర్ గ్రామంలో కేటాయించిన ఒక ఎకరము స్థలమునకు సంబంధించిన పత్రాలను బీరయ్య యాదవ్ కు అందించారు.

అనంతరము వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యములో నటరాజ్ థియేటర్ ప్రక్కన కల్వకుంట రోడ్లో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి జ్యోతిభాపూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగాచింత ప్రభాకర్ మాట్లడుతూ సమాజంలో గల కుల, వర్గ, వర్ణ వివక్షతల నిర్మూలనకు చదువు ఒక్కటే సరైన మార్గమని గుర్తించి, ఆ దిశగా కృషి చేసిన మహనీయుడు పూలే అన్నారు. వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. పూలే భవన నిర్మాణానికి కావలసిన నిధులు ఒక కోటి రూపాయలు ప్రభుత్వము ద్వారా అందించడానికి మంత్రి హామీ ఇచ్చినారని తెలిపారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ చరిత్రను తిరగరాసిన వ్యక్తి పూలే అని, మహిళల విద్య కోసం, సమాజంలోని దురాచారాల నిర్మూలనకు కృషి చేసిన మహోన్నతుడని అన్నారు. ఆయన అడుగుజాడలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు.

పూలే సామాజిక మార్పు ధ్యేయంతో అట్టడుగు వర్గాల అభ్యున్నతే పరమధ్యేయంగా జీవితాంతం తపన పడిన వ్యక్తిని కొనియాడారు.

బీరయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను, అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. మహనీయుల జయంతులను అధికారికంగా చేస్తుందని గుర్తుచేశారు. ప్రభుత్వం పూలే భవనానికి ఒక ఎకరా స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి నగేష్, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, సునీత మనోహర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాములు, కెవిపిఎస్ అధ్యక్షులు మాణిక్యం, యువజన సంఘాల అధ్యక్షులు కూనవేణుగోపాల్, శ్రీహరి, వరలక్ష్మి, పోలీస్ రామచంద్రం, వివిధ కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ గౌస్‌విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

# చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేశవ్ కుమార్



హైదేద్రాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీమాన్ తిరుక్కోవళ్ళూరి కేశవ్ కుమార్ నియమితులైనారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేశవ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వైష్ణవ సంఘం అభివృద్ధికి అభ్యున్నతికి వివిధ జిల్లాల కార్యవర్గ కలిసి పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర రాష్ట్ర పాలకమండలి సమావేశంలో చేసిన తీర్మానాలకు కట్టుబడి సంఘ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై పూర్తి విశ్వాసం, నమ్మకంతో తనకు ఈ పదవిని అప్పగించినందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ కు కేశవకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రమణ,ఉపాధ్యక్షులు తులసి సత్యనారాయణ, నిర్మల మనోహర్,ఎస్పీ. నరసింహం, ధర్మపురి శ్రీనివాస్, వరయోగి వెంకేశ్వర్లు, పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్

కరీంనగర్, ఏప్రిల్ 11:అవినీతి నిరోధక శాఖ అధికారులకు మరో అవినీతి అధికారిని పట్టుపడింది. మంగళవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ల కోసం పూదరి శ్రీనివాస్ నుండి 60వేల రూపాయలు తీసుకుంటుండగా పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మల, అటెండర్ శ్రీనివాసులను ఏసీబీ డీఎస్పీ భద్ర ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో సైతం డాక్యుమెంట్ల కోసం నగదు తీసుకొని మరోసారి డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా ఈరోజు పట్టుకున్నారు.

# నేడు నూతన వ్యవసాయ కళాశాల భవనంకు ప్రారంభోత్సవం

## - ప్రారంభించనున్న మంత్రులు కేటిఆర్, నిరంజన్ రెడ్డిలు
## - ప్రారంభోత్సవంకు అన్ని ఏర్పాట్లు చేయాలి
## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ప్రారంభానికి




సిద్ధమైంది. 35 ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటుచేసింది. 16 ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో కళాశాల భవనం, విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు, 19 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, ఫాంలాండ్స్‌ను నిర్మించింది. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాల, సెమినార్ రూములు, అధ్యాపకుల గదులు, అసోసియేట్ డీన్ చాంబర్, ఆధునిక లైబ్రరీ ఏర్పాటుచేశారు.

నేడు బుధవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి కే తారక రామారావు కళాశాల భవనం, హాస్టల్స్ ను ప్రారంభించనున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ క్షేత్ర స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను, హెలిప్యాడ్, సభాస్థలిని పరిశీలించారు.వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్న దృష్ట్యా కళాశాల ప్రక్కన సిద్ధం చేస్తున్న సభా వేదిక, ప్రజల కోసం ఏర్పాటు సిద్ధం చేయాలన్నారు.

వేదిక ప్రక్కన వీఐపీలకు, మీడియా ప్రతినిధుల కు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు, రైతులకు, మీడియా ప్రతినిధులకు సరిపడా త్రాగునీటి, భోజన ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రారంభోత్సవంకు వచ్చే ముఖ్య అతిథులు, వీఐపీలకు భవనంకు సంబంధించి సివిల్ స్ట్రక్చర్ తో పాటు అన్ని విభాగాల ఫంక్షనింగ్ ( పనితీరు ) తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి శ్రీనివాస్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, డీసీవో బుద్ధ నాయుడు, పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ ముఠా అరెస్ట్ - రూ.కోటికి పైగా నగదు సీజ్

హైదరాబాద్, ఏప్రిల్ 11:ఐపీఎల్ సీజన్ మొదలు కావడంతో ఐపీఎల్ మ్యాచ్ లపై ఆన్ లైన్లో బెట్టింగ్ జరుపుతున్న ముఠాను సైబారాబాద్ పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఏప్రిల్ 10న ఆర్సీబీ, లక్నో సూపర్ జాయింట్ మ్యాచ్ సందర్భంగా బాచుపల్లిలోని ఓ ఇంట్లో 10 మంది బెట్టింగ్ రాయుళ్లను అరెస్ట్ చేశారు. బాచుపల్లిలోని సాయి అనురాగ్ కాలనీలోని ఓ ఇంటిపై ఎస్ ఓటీ పోలీసులు దాడి చేసి 10 మంది బుకీలను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.60.39 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారి బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బు, ఆన్ లైన్ లో ఉన్న మనీ, స్వాధీనం చేసుకున్న నగదుతో కలిపి మొత్తం దాదాపు కోటి రూపాయలు సీజ్ చేశారు.

ఇక బెట్టింగ్ కు వినియోగిస్తున్న డు లైన్ బోర్డులు, 8 ల్యాప్‌టాప్‌లు, 3 టీవీలు, 8 కీప్యాడ్ ఫోన్లు, రెండు సీపీయూలు, కీ బోర్డులు, మానిటర్ సెట్ టాప్ బాక్స్, హెడ్‌సెట్లు, వైఫై రూటర్లు, ప్రింటర్, మైక్రోఫోన్లు, 10 స్మార్ట్ ఫోన్లు, మూడు టూ వీలర్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.. టీఎస్ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద బుకీలపై కేసు నమోదు చేసినట్లు సైబరాబాద్ తెలిపారు.

బెట్టింగ్ ముఠాలో విజయవాడకు చెందిన ప్రధాన నిర్వాహకుడు పాండు పరారీలో ఉన్నాడని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని చెప్పారు. అరెస్టయిన వారిలో వై.వెంకట శివరామ కృష్ణ, సింగమనేని కిరణ్ కుమార్, నందం శ్రీనివాస్ బాబు, కడియాల మహేష్, చెరెడ్డి కాశి, అద్దేపల్లి ప్రతాప్ గణ కుమార్, కె.విజయ్ కుమార్, జి. శ్రీకాంత్, ఎ.వినయ్, బి.వెంకట రత్న కుమార్ ఉన్నారు.

# దివ్యాంగులకు బస్సుపాసులు అందజేత

## - గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం,ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన దివ్యాంగులకు మధిర బస్ డిపో వారు జారీచేసిన బస్ పాస్,ఐడికార్డులను స్థానిక సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా దివ్యాంగులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమరికంటి ఎల్లయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేశ్వర్లు, గ్రామ దివ్యాంగులు, స్థానికులు తదితరులు ఉన్నారు.



ఆహ్వానం

అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్
తెలుగు శాఖ, హైదరాబాద్
మరియు
అశోక్‌నగర్ కల్చరల్ & వెల్ఫేర్ అసోసియేషన్
సంయుక్త ఆధ్వర్యంలో

**జాతీయ అవార్డు గ్రహీతల అభినందన సభ**

**తేది: 14-4-2023, ఆదివారం సా॥ 5.30 గం॥ల నుండి**
వేదిక: అశోక్‌నగర్ కల్చరల్ & వెల్ఫేర్ అసోసియేషన్, అశోక్‌నగర్ సర్కిల్ వద్ద, హైదరాబాద్

కవిగాయక సమ్మేళనం:సా॥ 5.30 నుండి 6.30 గం॥ల వరకు

**సభా కార్యక్రమం**

ముఖ్య అతిథి: శ్రీ కె.శివారెడ్డి
(సుప్రసిద్ధ కవి, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత)
సభాధ్యక్షులు : ఆచార్య కడారి సత్యమూర్తి
(అధ్యక్షులు ఎ.బి.బి.ఎస్.ఎస్.హైదరాబాద్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, సౌత్ ఇండియా)
గౌరవ అతిథులు: డా॥ రమేష్ కుమార్ జాధవ్
(పూర్వ డీన్, ఓరియంటల్ ఫాకల్టీ, ఓ.యు)
ఆచార్య సాగి కమలాకర శర్మ
(ఆచార్యులు, తెలుగుశాఖ, ఓ.యు)
విశిష్ట అతిథి: శ్రీ బైస దేవదాసు
(సంపాదకులు:నేటినిజం)
ఆత్మీయ అతిథులు: శ్రీ బి. రామమూర్తి
(అధ్యక్షులు, ఎ.సి.డబ్ల్యు.ఎ)
శ్రీ బి. సూర్యప్రకాష్
(సెక్రటరీ, ఎ.సి.డబ్ల్యు.ఎ)
సంస్థ నివేదిక: శ్రీమతి గోళ్ళమూడి పద్మావతి
(మహిళా విభాగం అధ్యక్షులు, తెలంగాణ శాఖ, ఎబిబిఎస్ఎస్)

**అవార్డు గ్రహీతలు**

డా॥ బి. జయరాములు- రాష్ట్ర భాషా గౌరవ్ సమ్మాన్
డా॥ పులిగడ్డ విజయలక్ష్మి- సరస్వతి సమ్మాన్
శ్రీమతి టి.వి. సుందరవల్లి శ్రీదేవి- సరస్వతి సమ్మాన్
డా॥కె. రామకృష్ణ- భారత్ భాషా భూషణ్
డా॥పుట్టపర్తి నాగపద్మిని- భారత్ భాషా భూషణ్
శ్రీ వి. రఘుశ్రీ- భారత్ భాషా భూషణ్
శ్రీమతి కె. లలిత-సంస్కృతి భూషణ్
డా॥ పి. లలితవాణి-సంస్కృతి భూషణ్
శ్రీమతి బి. లలితకుమారి- సాహిత్యశ్రీ
డా॥తిరునగరి శరత్‌చంద్ర- సాహిత్యశ్రీ
శ్రీ కె.ఎల్. కామేశ్వరరావు- సాహిత్యశ్రీ
కుమారి ఇందిరా రాణి- సమన్వయశ్రీ
శ్రీ గజవెల్లి దశరథ రామయ్య- సమన్వయశ్రీ
డా॥.వి.కె.ఆనంద ప్రభు
(డా॥పోతుకూచి సాంబశివరావు ఎక్సలెన్స్ అవార్డ్)
శ్రీ తంగిరాల చక్రవర్తి
(శ్రీ సతీష్ చతుర్వేది లైఫ్‌టైమ్ లిటరరీ అవార్డ్)
శ్రీమతి గోళ్ళమూడి పద్మావతి
(శ్రీమతి సుమన్ చతుర్వేది రాష్ట్రీయ స్మృతి అలంకరణ్)
శ్రీమతి ఆదువాల సుజాత
(శ్రీమతి ప్రేమ్ చతుర్వేది రాష్ట్రీయ స్మృతి అలంకరణ్)

**అందరూ ఆహ్వానితులే**

-శ్రీ తంగిరాల చక్రవర్తి
కార్యదర్శి,ఎ.బి.బి.ఎస్.ఎస్.

## బేగంపేటలో తమ తాజా వెంచర్ వావ్ !

### ఈట్స్ ను ప్రారంభించిన వావ్ ! మోమో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్



హైదరాబాద్, ఏప్రిల్ 11: వావ్ ! మోమో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ తాజా వెంచర్ వావ్ ! ఈట్స్‌ను బేగంపేటలో ప్రారంభించింది. ఈ నూతన ఔట్‌లెట్ , అత్యుత్తమమైన, అత్యంత ప్రాచుర్యం పొందిన మూడు బ్రాండ్లు : వావ్! చికెన్ ; వావ్! మోమో మరియు వావ్! చైనా లను ఒకే గూటి కిందకు తీసుకువస్తుందనే వాగ్దానం చేస్తుంది. ఫుడీస్ కలను ఇది సాకారం చేయడం మాత్రమే కాదు, మూడు అత్యంత రుచికరమైన కలినరీ సమ్మేళనంగా ఇది ఉంటుంది. వావ్ ! ఈట్స్ వద్ద పాకశాస్త్ర ఆవిష్కరణలు ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని కలిగిస్తాయి. తాజా పదార్థాలతో తయారుచేసే వంటకాలు, చవులూరించే అద్భుతాలుగా మారిపోవడమే కాదు నోరూరిస్తాయి. క్రిస్పీ చికెన్ మొదలు, నోటిలోనే కరిగిపోయే మోమోల వరకూ వావ్! ఈట్స్‌లో మీ కలినరీ ప్రయాణం మరింత కోరుకునేలా చేస్తుంది.అతిథులకు కలినరీ ప్రయాణం చేయించాలనే ప్రయత్నంలో తాము ఉన్నామని వావ్! మోమో ఫుడ్స్ కో?ఫౌండర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మురళీకృష్ణ అన్నారు. తమ మెనూ స్ట్రీట్ స్టైల్ స్నాక్స్, అతి సున్నితమైన రుచుల సంగమంలా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా 27 నగరాలలో 500కు పైగా ఔట్ లెట్లు కలిగిన వావ్! ఇప్పటికే కలినరీ సూపర్‌స్టార్‌గా ఖ్యాతి గడించింది. ఇప్పుడు వావ్! ఈట్స్ ప్రారంభంతో ఇప్పుడు మరో దశకు వీరు చేరనుంది. వావ్! ఈట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రసిద్ధ బ్లాగర్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు. ఈ ఉత్సాహాన్ని మరింతగా పెంచేందుకు సౌత్ ఇండియన్ సూపర్‌స్టార్ మొహమ్మద్ అలీ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన ఈ ఔట్‌లెట్ ప్రారంభించడంతో పాటుగా మరుపురాని రీతిలో ఈ ప్రారంభాన్ని నిలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో ఉన్న వావ్! ఈట్ మీ ఆకలిని తీర్చడమే కాదు, నూతన రుచులను కూడా చవిచూపించి, మరుపురాని జ్ఞాపకాలను సైతం అందిస్తుంది.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఎందుకు నమ్మాలి?

## -తండ్రి తాగితేనే తల్లికి అమ్మఒడి ఇస్తున్నందుకా?..
## -మద్యం అమ్మకాలతో వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నందుకా?..
## -మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాఖపట్టణం ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ప్రజలు ఎందుకు నమ్మాలని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె ఇక్కడ మీడియా తో మాట్లాడుతూ "నాలుగేళ్లలో 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 20 వేల కోట్ల భారం మోపినందుకు నమ్మాలా?.. మద్యపాననిషేదం అనిచెప్పి, మద్యం అమ్మకాలతో వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నందుకా?.. తండ్రి తాగితేనే తల్లికి అమ్మఒడి ఇస్తున్నందుకా?.. మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్‌ని పిచ్చి వాడిని చేసి, చంపినందుకా?.. తన అవినీతిని ప్రశ్నించిన దళితయువకుల్ని బలితీసుకున్నందుకా?.. మహిళల మానప్రాణాలతో ఆడుకుంటూ, వారి జీవితాలు నాశనంచేస్తున్నందుకా?.. ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేక, జనంలోకి రావడానికి ముఖం చెల్లనందుకు జగన్‌ను నమ్మాలా?" అని ప్రశ్నించారు.జగన్ బొమ్మతో కూడిన స్టిక్కర్ల ను ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు ఇళ్లగోడలపై అంటించడం చట్టవిరుద్ధం కాదా? అని అనిత ప్రశ్నించారు. ఏపీ ప్రివెన్షన్ యాక్ట్ 1997 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయపార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం, ప్రజల అనుమతి లేకుండా వారిఇళ్లపై ప్రకటనలు. బొమ్మలు అంటించడం చేయకూడదని తెలియదా? అని నిలదీశారు. టీడీపీ మహిళానేత కల్యాణి అరెస్టులో హద్దులు మీరి ప్రవర్తించిన పోలీసులపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదుచేస్తామన్నారు. మంత్రి రోజా ఇచ్చిన సవాల్‌ను తానుస్వీకరిస్తున్నానన్నారు. ఆమె ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని స్పష్టం చేశారు. పరదాలు, పోలీసులు, ప్రైవేట్ సెక్యూరిటీ లేకుండా జనంలోకి వచ్చే దమ్ము, ధైర్యం జగన్‌కు, రోజాకు ఉన్నాయా? అంటూ వంగలపూడి అనిత సవాల్ విసిరారు.

# ప్రమాదంలోచనిపోయిన లేదా వికలాంగత్వం పొందిన వారికి ఆర్థిక సహాయం

మెదక్, ఏప్రిల్ 11, (ఎక్స్ ప్రెస్ న్యూ స్):గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన లేదా వికలాంగత్వం పొందిన వారికి ఆర్థిక సహాయం అందించడంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో హిట్ అండ్ రన్ ( మోటార్ ప్రమాదాల పథకం-2022) పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 1, 2022 నుంచి మోటార్ ప్రమాదాల పథకం-2022 క్రింద జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ద్వారా నష్టపరిహారం అందించాలని నిర్ణయించింది అన్నారు. ఈ పథకం క్రింద చనిపోయిన కుటుంబాలకు 2 లక్షల ఆర్థిక సహాయం, గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్స నిమితం 50 వేల ఆర్థిక సహాయం అందించనుందని అన్నారు. అందులో భాగంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీలు ప్రతి మూడు మాసాలకొకసారి సమావేశమై అప్పటి వరకు జరిగిన ప్రమాదాలపై పూర్తి నివేదికలను పరిశీలించి ఆమోదం అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించవలసి ఉంటుందని, ఆ మేరకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ నేరుగా లబ్ధిదారుని ఖాతాకు డబ్బులు పంపుతుందని అన్నారు. జిల్లలో ఇప్పటి వరకు 17 ప్రమాద కేసులు నమోదు కాగా 15 కేసులపై ఎఫ్.ఐ.ఆర్., పోస్ట్ మార్టం నివేదిక తో పాటు సంబంధిత తహసీల్దార్లు ఎవరికీ క్లెయిమ్ అందించాలో వివరాలు కమిటీకి అందించారని, మిగిలిన రెండు కేసులపై త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందించాలని రమేష్ తెలిపారు.

# ఒరిస్సా కార్మికులకు విముక్తి.. స్వస్థలానికి పంపిన పోలీసులు..

కరీంనగర్, ఏప్రిల్ 11: ఇటుక బట్టీల్లో నిర్బంధంలో ఉన్న వలస కార్మికులకు సీఐడీ పోలీసులు విముక్తి కల్పిస్తున్నారు. సీఐడీ డీజీపీ మహేష్ భగవత్ ఆదేశాల మేరకు కరీంనగర్ రీజియన్ సీఐడీ సీఐ బీ.తిరుపతి రెడ్డి, ఎస్సైలు మల్లేశం, నుమలత మంగళవారం పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట ఇటుక బట్టీల్లో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. నిర్బంధంలో ఉన్న ఆరుగురు కార్మికులను గుర్తించారు. వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. వారి స్వస్థలం ఒరిస్సా రాష్ట్రం పాదంపూర్ గ్రామానికి ఇటుక బట్టీ నుండి పంపించారు. కృష్ణ మాజీ (34), ప్రేమ నంద్ మాజీ (10), చేతన్ బాగ్ (26), నగేష్ దొర (22), సరస్వతి మాజీ (30), బెలమతి బహాగ్ (72) లను రక్షించారు. పెద్దపల్లి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై రాజేష్, పెద్దపల్లి లేబర్ అధికారి రాంమోహన్, ఆర్ఐ నవీన్ రావు సహకారంతో ఇటుకబట్టీలో తనిఖీ చేసి నిర్బంధంలో ఉన్న కార్మికులను పెద్దపల్లి పోలీస్ స్టేషన్ తరలించి అక్కడి నుండి ఒరిస్సా రాష్ట్రం పాదంపూర్ పంపించారు. విముక్తి పొందిన కార్మికులు పోలీసు అధికారులు, లేబర్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు అజ్మీర్-ఢిల్లీ కంటోన్మెంట్ మధ్య రాజస్థాన్ తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాజస్థాన్ తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను 2023 ఏప్రిల్ 12న ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ రైలు ప్రారంభోత్సవం రోజున మాత్రం జైపూర్ నుంచి బయల్దేరి ఢిల్లీ కంటోన్మెంట్ వరకూ నడుస్తుంది. అనంతరం 2023 ఏప్రిల్ 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అజ్మీర్-ఢిల్లీ కంటోన్మెంట్ మధ్య నడుస్తుంది. మార్గ మధ్యంలో అల్వార్, గుర్‌గ్రామ్ స్టేషన్లలో ఆగుతుంది.ఈ కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అజ్మీర్ నుంచి 5 గంటల 15 నిమిషాల్లో ఢిల్లీ కంటోన్మెంట్ స్టేషన్‌కు చేరుకుంటుంది. ప్రస్తుతం ఇదే మార్గంలో ప్రయాణించే వేగవంతమైన రైలు శతాబ్ది ఎక్స్‌ప్రెస్' ప్రయాణ సమయం 6 గంటల 15 నిమిషాలు. కాగా, దీనితో పోలిస్తే వందేభారత్ ప్రయాణికులకు గంట సమయం ఆదా అవుతుంది.అజ్మీర్-ఢిల్లీ కంటోన్మెంట్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రపంచంలోనే 'హై-రైజ్ ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ ప్రాంతం గుండా ప్రయాణించే తొలి సెమీ- హైస్పీడ్ రైలుగా రికార్డులకెక్కుతుంది. ఈ రైలుతో రాజస్థాన్‌లోని పుష్కర్, అజ్మీర్ షరీఫ్ దర్గా తదితర ప్రసిద్ధ ప్రదేశాలు సహా ప్రధాన పర్యాటక ప్రాంతాలకు అనుసంధానం మెరుగవుతుంది.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.

అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే బలహీన వర్గాల హక్కుల కొరకు, మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసినా, సంఘ సంస్కర్త అని, సమాజంలో కుల పరమైన వివక్షలు, అన్యాయాలను రూపు మాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, ఏజిపి గుడిసె సదానందం, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పోతత్తూరి అనిల్ కుమార్, నక్క దివాకర్, కముటం అంజయ్యా, కొడిమ్యాల పురుషోత్తం, గడ్డం సత్యనారాయణ రెడ్డి, విద్యాసాగర్ రావు, బొడ్డు ప్రశాంత్, అభిలాష్, రాజూరి రమేష్, జెట్టి శేఖర్, అవధూత రజనీకాంత్, అంజయ్య, గంగరాజు న్యాయవాదులు పాల్గొన్నారు

# మాజీ వైస్ చైర్మన్‌కు మంత్రి కేటిఆర్ పరామర్శ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తవుటు కనకయ్యను మంగళవారం హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగామాజీ వైస్ చైర్మన్ తవుటు కనకయ్య ఆరోగ్య పరిస్థితీ, ఇప్పటి వరకూ అందించిన వైద్య సేవలను వారి కుమారుడు ,సీనియర్ జర్నలిస్ట్ టివి నారాయణ ను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలనీ కిమ్స్ వైద్యులకు మంత్రి సూచినీచారు.

# హాకీ టోర్నమెంట్ టీం విద్యార్థినిలకు పిఎస్ వీజీ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



చౌటుప్పల్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాలకుర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కే జి బి వి చౌటుప్పల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మే ఒకటి నుంచి పదో తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరిగే జాతీయ స్థాయిలో హాకీ పోటీల్లో పాల్గొనడానికి తెలంగాణా నుండి వెళుతున్న బి వైశాలి, ఎం శివవాణి లకు పిఎస్ వీజీ ఫౌండర్ పాలకుర్ల మురళి ఈ విద్యార్థులకు ఖర్చులకు గాను ఆర్థికంగా ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున ఇవ్వడం జరిగింది.

ఇందుకుగాను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కేజీ బీవీ పాఠశాల ఏసు ఉపాధ్యాయులు హర్షం ఎక్కం చేశారు

ఈ కార్యక్రమం లో పిఎస్విజి చైర్మన్ పాలకుర్ల మురళి స్పెషల్ ఆఫీసర్ కే భవాని, పి ఈ టి పి అనిత, ఇతర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఈనెల 14న ఎంఐఎం దావతే ఇఫ్తార్ ను విజయవంతం చేయండి

## -ఎన్ఎన్ గార్డెన్లో 10వేల మందికి సరిపడా ఇఫ్తార్..భోజన ఏర్పాట్ల పరిశీలన
## -ముఖ్యఅతిథిగా నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ రాక
## -ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): ఈనెల 14న నగరంలోని అశోక్ నగర్ ఎన్ఎన్ గార్డెన్ లో ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు కార్పొరేటర్లు, ఎంఐఎం నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు ఎన్ఎన్ గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దావత్ ఇఫ్తార్ కార్యక్రమ ఏర్పాట్లను తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు చేశామన్నారు. ఈకార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్సార్ డెకోరేటర్స్, సౌండ్స్, లైటింగ్, ఫంక్షన్ హాల్ నిర్వాహకులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతిఒక్కరికి ఆహ్వానం ఉందని, ఉమ్మడి జిల్లాకు చెందిన, కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో, సుమారు 10వేల మందికి సరిపడా భోజన



ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 6:30 ఇఫ్తార్, అనంతరం ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజనం ఉంటుందన్నారు. కావున నగర ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని గులాం అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అఖిల్ ఫిరోజ్, కార్పొరేటర్ షర్ఫుద్దీన్, నాయకులూ ఆతిన తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.